కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ బుధవారం 8 జనవరి 2025
సంపుటి: 14, సంచిక: 300 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


కిమ్స్‌లో శ్రీ తేజకు

## అల్లు పరామర్శ



2



2

16న హాజరు కావాలని కేటీఆర్‌కు

## ఈడీ నోటీసులు

---

సిరిసిల్లలో రెండు వేల ఎకరాల...

# ప్రభుత్వ భూమి కబ్జా

**జైలుకు వెళ్తేనే సీఎం అవుతానని కేటీఆర్ అనుకుంటే.. కవిత ముందు ఉన్నారు**

- భూముల అన్యాక్రాంతంపై ఫోరెన్సిక్ ఆడిట్ జరుగుతుంది
- కేటీఆర్ తప్పు చేయకపోతే కోర్టుల ముందుకు ఎందుకు వెళ్లారు
- విదేశీ కంపెనీకి వెళ్లిన నగదు ఎవరి ఖాతాలోకి వెళ్ళాయో తేలాల్సి ఉంది
- బీఆర్ఎస్ వాళ్లు అడిగితేనే కమిషన్లు వేశాము
- దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బీఆర్ఎస్
- అంతగా డబ్బులుఎక్కడి నుంచి వచ్చాయో తేలాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్య వ్యాఖ్యలు




**హైదరాబాద్ జనవరి 7 (నిఘా న్యూస్):** దేశంలోని ప్రాంతీయ పార్టీల్లో అత్యంత రిచెస్ట్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీకి అంత నగదు ఎలా వచ్చిందంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మారలేదని, కానీ ఆయన రైటర్ మారినట్లుగా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కారు రేసు కేసులో హైకోర్టు తీర్పు అనంతరం కేటీఆర్ ట్వీట్ చేసిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. ఆ క్రమంలో కేటీఆర్‌పై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ సియోల్ బాంబులు పేలడం మొదలవుతున్నాయన్నారు. చేసిన తప్పు ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసిన వారు ఎప్పటికీ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. అయితే న్యాయస్థానాలు, వ్యవస్థల ముందు బల ప్రదర్శన చేయడం కరెక్ట్ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. తప్పులు ఒప్పులు తేల్చేది కోర్టులని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు టార్గెట్ కాదని స్పష్టం చేశారు. తాము ఎవరినీ టార్గెట్ చేయలేదన్నారు. కేటీఆర్ తప్పు చేయక పోతే కోర్టుకు ఎందుకు వెళ్లారని ఆయన ప్రశ్నించారు. కొత్త సంవత్సరంలో కేటీఆర్‌లో స్పిరిట్ పెరిగిందని చమత్కరించారు.కాంగ్రెస్ పార్టీకి ..మిగతా 2లో

---




నేటి ప్రధాని సభకు...

# సిద్ధమైన విశాఖపట్నం

**సభా ప్రాంగణానికి రెండు కిలోమీటర్ల పరిధిలో ఆధార్ వెరిఫికేషన్**

**నేడు విశాఖకు చేరుకోనున్న సీఎం, డిప్యూటి సీఎం**

**విశాఖపట్నం జనవరి 7 (నిఘా న్యూస్):** భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు విశాఖపట్నం సిద్ధం అవుతోంది. ఇప్పటికే ప్రధాని మోడీ సభ ప్రాంగణాన్ని ఆధీనంలోకి తీసుకుంది. ఇంజనీరింగ్ గ్రౌండ్ కు రెండు కిలోమీటర్ల పరిధిలో స్థానిక ప్రజలకు ఆధార్ వెరిఫికేషన్ పూర్తి చేశారు. బయట నుండి వచ్చే వ్యక్తులపై నిఘా ఉంచనున్న పోలీసులు. సభా పరిసర ప్రాంతాల్లో నో ప్రయివేట్ డ్రోన్ ఫ్లై విధించారు. ఈ నేపథ్యంలో సభా ప్రాంగణంలో ఐదు వేల మంది పోలీసులు చేరుకుంటున్నారు. 35 మంది ఐపీఎస్ అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు. ఇక, ప్రధాని మోడీ కంటే ముందుగానే విశాఖ చేరుకోనున్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని మోడీకి స్వాగతం పలికి ఆ తర్వాత రోడ్‌షోలో పాల్గొనబోతున్నారు. బుధవారం మధ్యాహ్నం 12:55 గంటలకు విశాఖ చేరుకోనున్న సీఎం చంద్రబాబు. సాయంత్రం 4:15కి ప్రధాని మోడీకి స్వాగతం పలకనున్నారు. సాయంత్రం 4:45 నుంచి ప్రధాని మోడీతో కలిసి చంద్రబాబు, పవన్ కల్యాణ్ రోడ్‌షో నిర్వహిస్తారు. సా.5:30 గంటల నుంచి ప్రధాని మోడీ బహిరంగసభ ఉంటుంది. అదేరోజు రాత్రి 7:30కి సీఎం చంద్రబాబు వైజాగ్ నుంచి విజయవాడ బయల్దేరనున్నారు.అలాగే మధ్యాహ్నం విశాఖకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మ.12 గంటలకు విశాఖ చేరుకోనున్నారు. చంద్రబాబుతో కలిసి ప్రధాని మోడీకి స్వాగతం ..మిగతా 2లో

---



# ఫిబ్రవరి 5న ఢిల్లీ ఎన్నికలు

**10న నోటిఫికేషన్ విడుదల**
**17 వరకు నామినేషన్ల స్వీకరణ**
**20 వరకు నామినేషన్ల ఉపసంహకరణ**
**మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఒకేసారి పోలింగ్**

**న్యూఢిల్లీ జనవరి 7 (నిఘా న్యూస్):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 23తో ప్రస్తుత అసెంబ్లీ గడవు ముగుస్తుండటంతో ఆలోపే నూతన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం కోసం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఢిల్లీ అంతటా ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నట్లు పేర్కొంది. జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. జనవరి 17 వరకు ..మిగతా 2లో

---

# పరస్పరం దాడులకు దిగిన కాంగ్రెస్ బీజేపీ



ప్రియాంక గాంధీపై
బీజేపీ నేత అనుచిత వ్యాఖ్యలు
నిరసనగా బీజేపీ కార్యాలయంపై
కాంగ్రెస్ దాడులు
కాంగ్రెస్ కార్యాలయంపై
బీజేపీ ఎదుర్దాడి
రంగంలోకి దిగి
చెదరగొట్టిన పోలీసులు

2



---



## బీజేపీ నేతలు తలచుకుంటే గాంధీభవన్ పునాదులు ఉండవు

2

ఘాటుగా హెచ్చరించిన బండి, ఏలేటి, ధర్మపురి

---

జననాయకుడు పోర్టల్ ద్వారా

# ఫిర్యాదుల స్వీకరణ

**కుప్పంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం**

**ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న చంద్రబాబు**



**కుప్పం జనవరి 7(నిఘా న్యూస్):** మోడల్ నియోజకవర్గంగా కుప్పాన్ని తీర్చిదిద్దుతామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్ని ప్రాంతాలతో సమానంగా, అవసరమైతే మిన్నగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. కుప్పంలోని తెదేపా కార్యాలయంలో 'జననాయకుడు' పేరిట ఫిర్యాదుల స్వీకరణకు పోర్టల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలు, పార్టీ కార్యకర్తల సమస్యలు, విజ్ఞప్తులను సీఎం పరిశీలించారు. ప్రతి కౌంటర్ వద్దకు స్వయంగా వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు, ఫిర్యాదులు రిజిస్టర్ చేసేలా ఈ పోర్టల్‌లో ఏర్పాట్లు చేశారు. అనంతరం ..మిగతా 2లో

---



సుప్రీంను ఆశ్రయించిన

# కేటీఆర్

**నేడో రేపో విచారణకు వచ్చే అవకాశం**

**హైదరాబాద్ జనవరి7(నిఘా న్యూస్):** ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మాజీ మంత్రి కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు మంగళవారం కొట్టివేయడంతో ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లారు. బీఆర్ఎస్ న్యాయవాదుల బృందం కేసును సుప్రీంకోర్టులో ÷ల్ చేసింది. బుధవారం లేదా గురువారం కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని కేటీఆర్ తరపు న్యాయవాదులు చెబుతున్నారు. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ హైకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే దీనిపై విచారణ చేసిన కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది, ఇవాళ తాజాగా ఆయన వేసిన ..మిగతా 2లో

---

కేటీఆర్ క్వాష్ పిటిషన్

# కొట్టివేత

**విదేశీ సంస్థకు నేరుగా నగదు తరలింపుపై హైకోర్టు విస్మయం**

**ఈ లావాదేవీలపై లోతుగా విచారణ జరగాల్సిందే**

**కేబినేట్ అనుమతులు లేకుండా భారీగా నగదు బదిలీ**

**ఆర్థిక శాఖ అనుమతులు లేకుండా ఎలా చేశారు**



**హైదరాబాద్ జనవరి 7(నిఘా న్యూస్):** ఫార్ములా ఈ కార్ రేసు కేసులో వేగంగా పరిణామాలు మారుతున్నాయి. హైకోర్టు కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తీర్పు వెలువడిన వెంటనే, ఏసీబీ తన దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో కీలకంగా వ్యవహరిస్తున్న గ్రీన్‌కో సంస్థ, దాని అనుబంధ సంస్థల కార్యాలయాల్లో తనిఖీలు చేపట్టింది. హైదరాబాద్, మచిలీపట్నం కార్యాలయాల్లో సోదాలు సాగాయి. నిందితుల ..మిగతా 2లో

---

# భారత్ సరిహద్దుల్లో భూకంపం

**95కు చేరిన భూకంప మృతులుభారత్‌లోనూ సరిహద్దు ప్రాంతాల్లో ప్రకంపనలు**




**న్యూఢిల్లీ జనవరి 7(నిఘా న్యూస్):** నేపాల్ సరిహద్దుల్లో టిబెట్ సమీపంలో మంగళవారం ఉదయం భూకంపం సంభవించిన ఘటనలో 95 మంది మరణించారు. అంతకంతకూ మృతుల సంఖ్యల పెరుగుతోంది. అలాగే భారత్‌లోని పలు ప్రాంతాలు బిహార్, అసోం, పశ్చిమ బెంగాల్‌లో సైతం భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఈ మేరకు చైనా మీడియా సంస్థ వెల్లడించింది. టిబెట్ రాజధాని లాసాకు దాదాపు 400 కిలోమీటర్ల దూరంలోని షిగాట్సే నగరంలోని టింగ్రి కౌంటీ వద్ద భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు వివరించింది. మంగళవారం ఉదయం ..మిగతా 2లో

# సిరిసిల్లలో రెండు వేల ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా

**మొదటి పేజీ తరువాయి...**

బాండ్స్ ఎందుకు ఇచ్చారో అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చెప్పాలని డిమాండ్ చేశారు. బాండ్స్ మాత్రమే కాదు ఇంకా బయటకు రావాల్సినవి చాలా ఉన్నాయన్నారు. ఇక విదేశీ కంపెనీకి వెళ్లిన నగదు ఎవరి ఖాతాలోకి వెళ్ళాయో తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ ఏ కేసులో ఉన్నా.. మాజీ మంత్రి హరీష్ రావు అక్కడ ఉంటారంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ కుటుంబాన్ని కావాలని టార్గెట్ చేసే ఆలోచన లేదన్నారు. అయితే ఏది బయట పడినా,అందులో ఆ కుటుంబం పాత్ర మాత్రం ఉంటుందన్నారు. ఇక ఇప్పటి వరకు వేసిన కేసులు, విచారణ కమిషన్లు అన్ని బీఆర్ఎస్ పార్టీ వాళ్లు అడిగితేనే వేశామని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వరం, విద్యుత్, ఈ ఫార్ములా అంశాలపై సైతం విచారణ జరపాలని వారు కోరారని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. కక్షపూరితంగా, ఉద్దేశపూర్వకంగా చేసిందేమీ లేదన్నారు. వ్యవస్థలో వాళ్లు తప్పులు చేశారని. కాబట్టే అన్ని బయటపడుతోన్నాయని చెప్పారు. జైలుకు వెళ్తేనే సీఎం అవుతానని కేటీఆర్ అనుకుంటే, కల్వకుంట్ల కవిత ముందు ఉన్నారని గుర్తు చేశారు. ఇవేది లాభ నష్టాల కోసం జరుగుతున్నవి కావన్నారు. ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ నిజాలు చెప్తే, అన్ని విషయాలు బయటకు వస్తాయన్నారు. జాతీయ పార్టీలకు లేని నిధులు ప్రాంతీయ పార్టీలకు ఎలా వచ్చాయంటూ ఆయన అనుమానం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా దేశం గురించి తప్ప తెలంగాణ గురించి మాట్లాడలేదన్నారు. సంక్రాంతి పండుగ అనంతరం రికార్డులను ఫోరెన్సిక్ ఆడిట్ కోసం ప్రైవేట్ సంస్థలకు ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. భూదాన్, దేవాదాయ, అసైన్డ్ భూముల్లో జరిగిన కుంభకోణాలన్నీ ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా బహిర్గమవుతాయని పేర్కొన్నారు. సిరిసిల్లలో రెండు వేల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని తెలిపారు. రంగారెడ్డి, మెదక్, మేడ్చల్ జిల్లాల్లో జరిగిన భూ బాగోతం ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత వెలుగులోకి వస్తుందన్నారు. ఇక భూభారతి బిల్లు గవర్నర్ వద్ద ఉందని వివరించారు. గవర్నర్ నుంచి అనుమతి రాగానే గెజిట్ విడుదల అవుతుందని తెలిపారు. అయితే రూల్స్ ఫ్రేమ్ చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. విద్యుత్ కమిషన్ రిపోర్ట్ వచ్చింది. ప్రభుత్వం లీగల్ ఒపినియన్ తీసుకుంటున్నదన్నారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ బహిరంగ విచారణ సైతం కొనసాగుతోందన్నారు. అయితే ఫోన్ ట్యాపింగ్ కేసు ఇంకా అవ్వ లేదని స్పష్టం చేశారు. ఈ కేసు ఇంకా కొనసాగుతుందన్నారు. తాను మంత్రి అయిన తర్వాత మా జిల్లా మాజీ మంత్రి తాను ఎదురు పడలేదన్నారు. అసలు ఉన్నాడా లేడా అన్నట్లుగా ఉందన్నారు.




## 16న హాజరు కావాలని... కేటీఆర్‌కు ఈడీ నోటీసులు

**హైదరాబాద్ జనవరి 7(నిఘా న్యూస్):** ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మరోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నెల 16న విచారణకు రావాలని కేటీఆర్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది. వాస్తవానికి ఈడీ ఎదుట కేటీఆర్ మంగళవారమే హాజరు కావాల్సి ఉంది. అయితే, ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ రద్దు చేయాలని ఇప్పటికే హైకోర్టులో వేసిన కేసులో తీర్పు రిజర్వ్‌లో ఉందని తెలిపారు. హైకోర్టుపైనున్న గౌరవంతో.. తీర్పును వెలువరించేంత వరకు ఈ అంశంలో తనకు సమయం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ఈడీకి కేటీఆర్ సమాధానం పంపారు. అయితే ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ క్రమంలో ఈడీ తాజాగా మళ్లీ నోటీసులు జారీ చేసి 16న విచారణకు రావాలని కేటీఆర్‌ను ఆదేశించింది. హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారు. కాగా, క్వాష్ పిటన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నందినగర్‌లోని కేటీఆర్ నివాసానికి పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు.

## కేటీఆర్ క్వాష్ పిటిషన్ కొట్టివేత

**మొదటి పేజీ తరువాయి...**

ఇళ్లపై సోదాలు చేపట్టేందుకు కోర్టు నుండి సెర్చ్ వారెంట్‌ను కూడా పొందింది. అయితే. తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఆర్డర్ కాపీ సిద్ధమైంది. ఈ ఆర్డర్ కాపీలో జడ్జి లక్ష్మణ్ సంచలన అంశాలు ప్రస్తావించారు. హెచ్ఎండిఎ పరిధికి మించి డబ్బు బదిలీ జరిగిందని హైకోర్టు వెల్లడించింది. కేబినెట్ ఆమోదం లేని లావాదేవీలపై విచారణ జరగాలని హైకోర్టు సూచించింది. కేటీఆర్ ఆదేశాలతోనే చెల్లింపులు జరిగాయని అంటున్నారని, చెల్లింపులతో ఎవరు లబ్ది పొందారో తెలియాలని హైకోర్టు అభిప్రాయపడింది. ఫార్ములా ఈ-రేస్ కేసు విచారణకు తగిన సమయం ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసుపై ఏసీబీ ఆధారాలు సేకరించాలని, ఫార్ములా ఈ-రేస్ కేసులో మేం ఇప్పుడే జోక్యం చేసుకోమని హైకోర్టు ధర్మాసనం వెల్లడించింది. ఈ-రేస్ వ్యవహారంలో ఏం జరిగిందో దర్యాప్తులో తేలుతుందని, ఈ తీర్పు కేటీఆర్ క్వాష్ పిటిషన్‌కు మాత్రమే వర్తిస్తుందని హైకోర్టు వెల్లడించింది.ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టి వేయాలంటూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. అధికారాన్ని దుర్వినియోగం చేశారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. హెచ్ఎండీఏ ఖాతాలోని డబ్బును నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర ఖజానాకు నష్టం చేకూర్చి ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలకు లబ్ది చేకూర్చారని అభియోగాలున్నాయి. ఆరోపణల మేరకు ఏసీబీ అధికారులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పురపాలక మంత్రిగా ఉన్న కేటీఆర్, హెచ్ఎండీఏ నిధులను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులకు మంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి బాధ్యుడిగా ఉండాలి. ఉత్తమ పరిపాలన అందించే బాధ్యత మంత్రులపైనే ఉంటుంది‘ అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ఉత్తర్వులను హైకోర్టు ఉదహరించింది. కాగా, ఫార్ములా ఈ కేసుకు సంబంధించి కేటీఆర్ వేసిన పిటిషన్‌పై హైకోర్టు ఇచ్చిన తీర్పు అనంతరం వేగంగా పరిణామాలు మారిపోయాయి. హైకోర్టు తీర్పుపై ఓవైపు బీఆర్ఎస్ వర్గాల్లో ఆందోళన నెలకొంది. హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టుకు వెళ్లే యోచనలో కేటీఆర్ ఉన్నట్లు సమాచారం. మరోవైపు సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం కీలక పిటిషన్‌ను దాఖలు చేసింది. తమ వాదనలు వినకుండా కేటీఆర్ పిటీషన్‌పై ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దంటూ సర్కార్ కేవియట్ దాఖలు చేసింది. దీంతో కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయించినప్పటికీ వెంటనే మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశాలు తక్కువగా ఉంటాయి. తెలంగాణ ప్రభుత్వ వాదనలు విన్న తర్వాతే సుప్రీం కోర్టు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది. అలాగే ఫార్ములా ఈ కార్ రేసుకు సంబంధించి కేటీఆర్‌కు ఈడీ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈనెల 16న విచారణకు రావాల్సిందిగా ఈడీ నోటీసుల్లో పేర్కొంది. ఈ క్రమంలో ఈడీ విచారణకు కేటీఆర్ హాజరవుతారా లేదా అనే ఉత్కంఠ నెలకొంది. అటు హైకోర్టు తీర్పు తర్వాత ఏసీబీ అధికారులు సమావేశమయ్యారు. తీర్పు నేపథ్యంలో తదుపరి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై అధికారులు చర్చించారు. సర్చ్ వారెంట్ కోసం కోర్టు నుంచి ఏసీబీ అనుమతి పొందింది. కేటీఆర్, అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిపై సోదాలకు కోర్టు సర్చ్ వారెంట్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఏ క్షణంలోన్కెనా కేటీఆర్ ఇంటికి ఏసీబీ అధికారులు చేరుకోనున్నారు.

## ఫిబ్రవరి 5న ఢిల్లీ ఎన్నికలు

**మొదటి పేజీ తరువాయి...**

నామినేషన్‌లు స్వీకరించనున్నారు. జనవరి 20 వరకు నామినేషన్‌ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. షెడ్యూల్ విడుదల సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ ఈవీఎంలపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంపై క్లారిటీ ఇచ్చారు. ఓటర్ లిస్ట్ ట్యాంపరింగ్ జరిగిందన్న ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపింది. ఈవీఎంలను ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని స్పష్టం చేసింది. గత ఏడాది ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేసింది. దేశంలో ఓటర్ల సంఖ్య 99 కోట్లు దాటిందని, మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటిందని సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు. ఈ ఏడాది తొలి ఎన్నికలు ఢిల్లీలో జరగబోతున్నాయని అన్నారు. ఢిల్లీలో అన్ని ప్రాంతాల ఓటర్లు ఉంటారని పేర్కొన్నారు. ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలు సీఈసీ రాజీవ్‌కుమార్ ఖండించారు. ఈవీఎంలతోనే ఫలితాలు పారదర్శకంగా ఉంటాయని, ఈవీఎంల రిగ్గింగ్ జరిగినట్లు ఇంతవరకు ఎక్కడా నిరూపణ కాలేదని ఆయన తెలిపారు. ఈవీఎంల రిగ్గింగ్ సాధ్యం కాదని చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ఇదే తనకు చివరి ప్రెస్ మీట్ అని సీఈసీ చెప్పారు. ఓటింగ్ శాతంపై కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తుండటంపై కూడా సీఈసీ స్పందించారు. పోలింగ్ రోజు సాయంత్రం ఆరు గంటలకు ఖచ్చితమైన పోలింగ్ శాతం వెల్లడించడం సాధ్యం కాదని అన్నారు.

# పరస్పరం దాడులకు దిగిన కాంగ్రెస్ బీజేపీ





**హైదరాబాద్ జనవరి 7(నిఘా న్యూస్):** బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు పరస్పర దాడులతో హైదరాబాద్ నాంపల్లి ప్రాంతంలోని ఈ రెండు పార్టీ ఆఫీసుల వద్ద ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీపై ఢిల్లీ బీజేపీ కాల్కాజీ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ బిదురి చేసిన వ్యాఖ్యలపై వివాదం కొనసాగుతోంది. రమేష్ బిదురి వ్యాఖ్యలకు నిరసనగా, రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కేంద్ర మంత్రులను అడ్డుకోవాలని యూత్ కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ కార్యకర్తలు హైదరాబాద్ నాంపల్లి బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించారు. రాళ్లు, కోడిగుడ్లతో దాడులు చేసి, రమేష్ బిదూరి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ దాడిలో ఓ బీజేపీ కార్యకర్త తలకు తీవ్ర గాయాలపాలయ్యాడు. దీనికి ప్రతిగా, కోపోద్రికులైన బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తలపై కర్రలతో దాడి చేయడానికి ప్రయత్నించడంతో, ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. తరవాత బీజేపీ కార్యకర్తలు దాడికి దిగడంతో గాంధీ భవన్ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గాంధీ భవన్ ముట్టడించేందుకు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున రావడంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పెద్దఎత్తున గాంధీ భవన్ వద్దకు చేరుకున్న కాషాయం కార్యకర్తలు అక్కడ ఉన్న ఫ్లెక్సీలను చింపివేశారు. దీంతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఇరువర్గాల మధ్య పెద్దఎత్తున ఘర్షణ జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో బీజేపీ శ్రేణులను అడ్డుకున్న పోలీసులు వారిని అరెస్టు చేశారు. తెలంగాణలో బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి తీవ్ర రాజకీయ ప్రకంపనలు రేపుతోంది. ఈ ఘటనపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందిస్తూ, రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ దాడిని దురదృష్టకరంగా అభివర్ణిస్తూ, ప్రభుత్వ వైఫల్యాన్ని బహిర్గతం చేస్తున్నారు. దాడి అనంతరం, బీజేపీ కార్యకర్తలు గాంధీభవన్‌ను ముట్టడించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. కానీ పోలీసులు అప్రమత్తమై బీజేపీ శ్రేణులను అడ్డుకోవడంతో, గాంధీభవన్ వైపుగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో, బీజేపీ కార్యకర్తలు రాళ్ల దాడి చేస్తుండగా, పోలీసులు వారిని నియంత్రించేందుకు లాఠీచార్జ్ చేశారు. పలువురిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరోవైపు, ఈ ఘటన తర్వాత బీజేపీ కార్యాలయం వద్ద అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు చేరుకుని నిరసనలు వ్యక్తం చేశారు.

## బీజేపీ నేతలు తలచకుంటే గాంధీభవన్ పునాదులు ఉండవు

**న్యూఢిల్లీ జనవరి 7 (నిఘా న్యూస్):** బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ దాడిని బీజేపీ తీవ్రంగా ఖండిరచింది. పార్టీ నేతలు ఈ దాడిని తీవ్రంగా తీసుకున్నారు. తాము తలచుకుంటే గాంధీభవన్ ఉంటుందా అని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ మూకలు దాడి చేయడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 మంది కార్యకర్తలొచ్చి దాడులు చేస్తుంటే బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే గాంధీభవన్ సహా కాంగ్రెస్ కార్యాలయాల పునాదులు కూడా మిగలవని హెచ్చరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అధికార పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. రాళ్ల దాడులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించాలనుకుంటోందా పిల్లలు, వృద్ధులకు రాళ్ల తగిలితే పరిస్థితి ఏ విధంగా ఉండేదా తెలియదా అని నిలదీశారు. బీజేపీ కార్యకర్తల సహనాన్ని చేతగానితనంగా భావించొద్దన్నారు. తప్పుడు వ్యాఖ్యలు ఎవరు చేసినా ఖండిరచాల్సిందే. చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేగాని చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని భయపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. తక్షణమే దాడికి పాల్పడ్డ కార్యకర్తలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ శాసన సభ పక్షనేత మహేశ్వర్ రెడ్డి స్పందిస్తూ బీజేపీ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నానన్నారు. బీజేపీ కార్యాలయం పై కాంగ్రెస్ దుండగులను పంపించి దాడులు చేశారని, కార్యకర్తల తలలు పగలగొట్టారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వ ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఏం చెప్పాలని అనుకుంటున్నారు.. ఏమిటి ఈ సంస్కృతి.. రాష్ట్రానికి హోంమంత్రి లేరు.. సీఎం ఏం చెప్పాలని అనుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పీసీసీ చీఫ్ దీనికి బాధ్యత వహించాలని, మహేష్ కుమార్ గౌడ్ వి చిల్లర చేష్టలు అని ఆయన ధ్వజమెత్తారు. దాడికి బాధ్యత వహించి మహేష్ కుమార్ గౌడ్ రాజీనామా చేయాలని, హోం మంత్రి సీఎం చేతుల్లో ఉంది ఆయన రాజీనామా చేస్తారా ? అని ఆయన దుయ్యబట్టారు. దీంతోపాటు.. ఫార్ములా ఈ రేసు కేసు గురించి మాట్లాడుతూ కేటీఆర్ అధికారుల ప్రమేయం ఉందని అంటున్నారని, అధికారులను కేటీఆర్ బెదిరించారన్నారు. కేటీఆర్ నిర్దోషి ఐతే నిలబడి ఎదుర్కోవాలని, వాస్తవాలను బయటపెట్టాలన్నారు. గత ప్రభుత్వంలో అనేక అక్రమాలు జరిగాయన్నారు మహేశ్వర్ రెడ్డి. ఈ పరిస్థితులపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆయన మాట్లాడుతూ, ‘బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి దురదృష్టకరమైన ఘటన. ఇది కాంగ్రెస్ పార్టీ అసహనాన్ని, బీఆర్ఎస్ తరహా విధానాలను ప్రతిబింబిస్తోంది. మేము కూడా ప్రతిగా ఇలానే ప్రవర్తిస్తే, వీరి జాతీయ నాయకులు ఎక్కడికి దాక్కుంటారో‘ అని ప్రశ్నించారు. అదే సమయంలో, తెలంగాణలో అవినీతి విషయాలపై ఆయన తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ‘కేటీఆర్ ఎంతకాలం తప్పించుకుని తిరుగుతారు. చంచల్‌గూడ జైలుకు వెళ్లాలా లేక తీహార్ జైలుకు వెళ్లాలా అనేది కేటీఆర్ నిర్ణయించుకోవాలి. కేసీఆర్ కుటుంబం లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిరది. ప్రజల డబ్బును దోచుకుని కోర్టుల్లో పిటిషన్లు వేస్తూ కాలయాపన చేస్తున్నారు. బీజేపీ మాత్రం తెలంగాణలో త్వరలో అధికారంలోకి వస్తుంది అని ధర్మపురి భరోసా వ్యక్తం చేశారు. తెలంగాణలో పాలనపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల విధానాలను విమర్శిస్తూ, బీజేపీ తన రాజకీయ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టంగా పేర్కొన్నారు.

## జననాయకుడు పోర్టల్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ

**మొదటి పేజీ తరువాయి...**

నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ‘ఫిర్యాదుల స్వీకరణకు ’జననాయకుడు’ పేరుతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ప్రజలతో పాటు తెదేపా నేతలు, కార్యకర్తలు తమ ఫిర్యాదులు, సమస్యలను నమోదు చేయవచ్చు. వాట్సప్ ద్వారా కూడా సమాచారం ఇవ్వొచ్చు. వాటిని పోర్టల్‌లో నమోదు చేసి విశ్లేషించి పరిష్కారం చూపుతాం. స్థానిక ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గం విషయంలో నాపై ప్రత్యేక బాధ్యత ఉంది. ఇక్కడి ప్రజలు వరుసగా 8 సార్లు గెలిపించారు. సీఎంగా ఉన్నందున అంచనాలు ఎక్కువగా ఉంటాయి. ఏ అర్జీ వచ్చినా నిర్దిష్ట సమయంలో పరిష్కార మార్గం చూపిస్తాం. ఇది వినూత్న ప్రయోగం అని చంద్రబాబు అన్నారు. స్వర్ణ కుప్పంలో భాగంగా ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. వివిధ కంపెనీల ప్రతినిధులతో సీఎం సమావేశమయ్యారు. చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం ఐపీ తంబిగాని పల్లి, తంబి గానిపల్లి గ్రామంలో 41.22 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ప్రాసెసింగ్ ప్లాంట్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. మదర్ డెయిరీ ఫ్రూట్ విజిటబుల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.105.10 కోట్ల వ్యయంతో ఈ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. 4,800 మందికి ఉపాధి దిశగా ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఫ్రూట్ పల్ప్ (మామిడి, టమోటా) తయారీ ద్వారా 50 వేల మంది రైతులకు ప్రయోజనం పొందేలా చర్యలు చేపడుతున్నట్లు మదర్ డ్కెరీ డిప్యూటీ మేనేజింగ్ డ్కెరెక్టర్ జయ తీర్థ చారి సీఎంకు వివరించారు.అలాగే శాంతిపురం మండలం ఐపీ తంబీ గానిపల్లి, తంబి గానిపల్లి గ్రామం వద్ద 40 ఎకరాలలో ఏపీఐఐసీ ద్వారా శ్రీజ ప్రొడ్యూసర్ కంపెనీ (పాల పొడి తయారీ)కి భూమిని కేటాయించారు. దాదాపు రూ.233 కోట్లతో నాలుగు వేల మందికి ఉపాధి కల్పించే విధంగా ఈ ప్రాజెక్టను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే లక్ష మంది మహిళా రైతుల భాగస్వామ్యంగా ఉన్నారని ముఖ్యమంత్రికి సీఈఓ తిమ్మప్ప, చ్కెర్మన్ శ్రీదేవి వివరించారు. ఒకే రోజు 200 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి చేసే సామర్థ్యం గల క్యాటిల్ ఫీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన




చేశారు. కుప్పం మున్సిపాలిటీలో అర్బన్ ప్రాజెక్టుల నిర్వహణ, అధికారుల అతిథి గృహాల నిర్మాణం కోసం సమీకృత కాంప్లెక్స్‌లో రూ.10 కోట్ల అంచనా వ్యవయంతో కమాండ్ కంట్రోల్ రూమ్ (2 అంతస్తులు) నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. డీకే పల్లి పార్కుల అభివృద్ధి, సుందరీకరణ, కుప్పం ఏరియా అభివృద్ధిలో రోడ్డు జంక్షన్లు, వీధి దీపాలను ప్రత్యేక గ్రాంట్లతో రూ.60.20 కోట్ల అంచనా వ్యయంతో కుప్పంలో ఏర్పాటు చేశారు. అలాగే రూ.110.21 కోట్లతో కుప్పం నియోజకవర్గంలోని 451 డ్కెనేజీ వర్కులను, జీఎస్ హెచ్11- ఎస్‌డీపీ నిధుల ద్వారా చేపట్టిన పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభోత్సవం చేశారు.



## కిమ్స్‌లో శ్రీ తేజకు అల్లు పరామర్శ

**హైదరాబాద్ జనవరి 7(నిఘా న్యూస్):** సినీ నటుడు అల్లు అర్జున్ సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించారు. తెలంగాణ ఎఫ్‌డీసీ ఛ్కెర్మన్, నిర్మాత దిల్ రాజుతో కలిసి లోపలికి వెళ్లారు. సుమారు 20 నిమిషాల పాటు ఆస్పత్రిలో ఉన్న అల్లు అర్జున్, వైద్యులతో మాట్లాడి శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాలుడి తండ్రి భాస్కర్‌తోనూ మాట్లాడారు. మరోవైపు ఆస్పత్రి వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. కేసు నమోద్కెన నేపథ్యంలో పరామర్శకు వెళ్లొద్దని లీగల్ టీమ్ చెప్పడంతో శ్రీతేజ్ వద్దకు రాలేదని ఇటీవల అల్లు అర్జున్ నిర్వహించిన ప్రెస్ మీట్‌లో తెలిపారు. తాజాగా పోలీసులకు సమాచారం ఇచ్చిన తర్వాత కిమ్స్ ఆస్పత్రికి వెళ్లి శ్రీతేజ్‌ను పరామర్శించారు. గత నెల 4న ’పుష్ప2’ బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన రేవతి చనిపోగా, ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం ఆ బాలుడిని కిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే రేవతి కుటుంబానికి అల్లు అర్జున్‌తో పాటు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్, దర్శకుడు సుకుమార్ ఆర్థికసాయం ప్రకటించారు. అల్లు అర్జున్ రూ.కోటి, పుష్ప 2 నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ.50లక్షల చెక్కులను ఇటీవల దిల్ రాజు ద్వారా ఆ కుటుంబానికి అందజేశారు.



## భారత్ సరిహద్దుల్లో భూకంపం

**మొదటి పేజీ తరువాయి...**

ఈ ప్రాంతంలో వరుసగా పలుమార్లు భూకంపం సంభవించిందని తెలిపింది. తొలుత ఉదయం 6.35కు.. ఆ తర్వాత 7.02 గంటలకు 10 కిలోమీటర్లు లోతుగా 4.7 తీవ్రతతో భూకంపం సంభవించిందని పేర్కొంది. ఆ కొద్ది సెకన్లకే అంటే 7.07 గంటలకు 30 కిలోమీటర్ల లోతులో మళ్లీ భూమి మరింతగా కంపించిందని, ఇది 4.9 తీవ్రతతో వచ్చిందని చ్కెనా మీడియా చెప్పింది. హిమాలయ ప్రాంతంలో తరచూ భూకంపాలు సంభవిస్తోంటాయని గుర్తు చేసింది. అయితే 2015లో నేపాల్‌లో 7.8 తీవ్రతతో భూకంపం ఏర్పడిందని గుర్తు చేసింది. ఈ ఘటనలో దాదాపు 9 వేల మంది మరణించారని వివరించింది. అలాగే 22 వేల మంది గాయపడ్డారని చెప్పింది. అయితే ఈ భూకంప తీవ్రతకు లక్షలాది ఇళ్లు నేలమట్టం అయ్యాయని గుర్తు చేసింది.

## సుప్రీంను ఆశ్రయించిన కేటీఆర్

**మొదటి పేజీ తరువాయి...**

క్వాష్ పిటిషన్‌ను రద్దు చేస్తూ తీర్పు చెప్పింది. అంతేకాకుండా అంతకుముందు కేటీఆర్‌ను అరెస్టు చేయవద్దంటూ రెండుసార్లు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సైతం న్యాయస్థానం ఎత్తివేసింది. దీంతో కేటీఆర్‌ను అరెస్టు చేసే అవకాశాలు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టును కేటీఆర్ ఆశ్రయిచారు. మరోవైపు సుప్రీంకోర్టును కేటీఆర్ ఆశ్రయిస్తారని ముందుగానే పసిగట్టిన తెలంగాణ ప్రభుత్వం ఆయన కంటే ముందే ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేసింది. తమ వాదనలు వినకుండా కేటీఆర్ పిటీషన్‌పై ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దంటూ సర్కార్ కేవియట్ దాఖలు చేసింది. దీంతో సుప్రీంకోర్టును కేటీఆర్ ఆశ్రయించినప్పటికీ వెంటనే మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశాలు తక్కువగా ఉండనున్నాయి. తెలంగాణ ప్రభుత్వ వాదనలు విన్న తర్వాతే సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది.

## నేటి ప్రధాని సభకు... సిద్ధమైన విశాఖపట్నం

**మొదటి పేజీ తరువాయి...**

పలకనున్న పవన్ సా.4:45 నుంచి ప్రధాని మోడీతో కలిసి రోడ్ షోలో పాల్గొననున్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ సా.5:30 గంటల నుంచి ప్రధాని మోడీ బహిరంగసభలో పాల్గొంటారు. రాత్రి 7:25 గంటలకు విశాఖ నుంచి గన్నవరం బయల్దేరి పవన్ కల్యాణ్ రానున్నారు.

# మల్లాపూర్ లో రహదారి నిర్మాణ పనులు ప్రారంభం

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మల్లాపూర్, జనవరి 7 (నిఘా న్యూస్):** మల్లాపూర్ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఓల్డ్ మల్లాపూర్ ఇదమ్మ టెంపుల్ వద్ద 60 లక్ష ల రూపాయలతో సీ సీ రోడ్ నిర్మాణానికి స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మల్లాపూర్ ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. మల్లాపూర్ లోని వివిధ దేవాలయాల కమిటీ సభ్యులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ.ఈ.స్రవంతి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

### జిహెచ్ఎంసి కమిషనర్ ను కోరిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, జనవరి 7 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజక వర్గంలో అభివృద్ధి పనుల కోసం రూ.30 కోట్ల నిధులు కేటాయించాలని నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి కోరారు. మంగళవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఉప్పల్ నియోజకవర్గంలో 10 డివిజన్లకు ఒక్కొక్క డివిజన్ కు మూడు కోట్ల చొప్పున మొత్తం రూ.30 కోట్ల నిధులను కేటాయించాలని ఈ సందర్భంగా కమిషనర్ ను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్పల్లి రాజశేఖర్ పాల్గొన్నారు.

# పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి

### పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



**పోచారం, జనవరి 7 (నిఘా న్యూస్):** పాఠశాలల్లో మౌలిక వసతులను పరిశీలించిన పోచారం మున్సిపాలిటీ చైర్మన్ కొండల్ రెడ్డి. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని కొర్రెముల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల పనితీరు వాళ్లు చెప్పే బోధన, వాళ్ళ వ్యవహారి శైలిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. దీంతో విద్యార్థులు ఆయన దృష్టికి కొన్ని సమస్యలు తీసుకొచ్చారు. అట్టి సమస్యను వెంటనే పరిష్కరించి, ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని కోరారు. అనంతరం విద్యార్థుల బోధన పరిక్రమ శిక్షణను పరిశీలించారు. పద్యాలు చక్కటి విద్యను విద్యార్థులకు అందించాలని కోరా. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సూపర్వైజర్ వినోద్ రెడ్డి పాల్గొన్నారు.

# రింగ్ రోడ్డులో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

### 20 కార్లకు బ్లాక్ స్టిక్కర్లు తొలగించి చలాన్ల విధింపు



**ఉప్పల్, జనవరి 7 (నిఘా న్యూస్):** ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద ట్రాపిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్ ను ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. కారు డోర్ అద్దాలకు బ్లాక్ స్టిక్కర్ ఉన్న వాహనాలను ఆపి ఉప్పల్ ట్రాపిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి స్వయంగా బ్లాక్ స్టిక్కర్లను తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రూల్స్ కి విరుద్ధంగా ఉంటే తగు చర్యలతో పాటు జరిమానాలు విధిస్తామన్నారు. మంగళవారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో 20 కార్లను ఆపి బ్లాక్ అద్దాల స్టిక్కర్లను తొలగించి ఒక్కొక్కరికి 700 రూపాయల చలాన్లు వేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ బాబ్యానాయక్, ఎస్ఐ లు బాల నరేష్, రమేష్, ఏఎస్ఐ భారతి, సిబ్బంది పాల్గొన్నారు.



**అంబర్ పేట్ డివిజన్ బాపూ నగర్ లో కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా డ్రైనేజ్ మ్యాన్ హెూల్ పాడైపోయిందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పాడైపోయిన మ్యాన్ హెూల్ ను వెంటనే నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాములు గంగపుత్ర, జాకీ బాబు,సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.**

*–అంబర్ పేట, జనవరి 7 (నిఘా న్యూస్):*

# ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకుంటాను

- పేద విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్
- విద్యార్థులకు స్టడీ మెటీరియల్,
- నగదు అందజేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి



**హబ్సిగూడ, జనవరి 7 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజక వర్గంలోని హబ్సిగూడ జిల్లా పరిషత్ హై స్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హబ్సిగూడ డివిజన్ లోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదుతో పాటు, ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను, ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను గత 26 సంవత్సరాలుగా మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని, పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోట్ పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు అందజేసినట్లు తెలిపారు. క్రీడా సామాగ్రి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు, ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను విద్యార్థులకు పంపిణీ చేశామని వివరించారు. ఆర్థికంగాపై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు, విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగిందని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్ దని ఆయన తెలియజేశారు..

# విద్యుత్ లో ఓల్టేజీ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి జనవరి 7 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి చొరవతో సమస్య పరిష్కారం అయ్యింది. శ్రీకాళహస్తి పట్టణంలోని బంగారమ్మ గుడి కాలనీ కైలాసగిరి కాలనీ నందు నెలకొంటున్న లో ఓల్టేజీ సమస్యను పరిష్కరించండి అంటూ కైలాసగిరి కాలనీ వాసులు విద్యుత్‌శాఖ అధికారులకు ఎన్నో సార్లు మొరపెట్టుకున్నారు. కానీ ఫలితం లేకుండా పోయింది. శ్రీకాళహస్తి పట్టణంలోని బంగారమ్మ గుడి కాలనీ కైలాసగిరి కాలనీ ప్రజలు వోల్టేజ్ విద్యుత్ కారణంగా ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నారు. దీనివలన ఇంట్లో లైట్లు వెలగకపోవడం, ఫ్యాన్లు తిరగకపోవడం చాలా ఇబ్బందులు పడేవారు. విద్యుత్ వినియోగం పెరగడంతో అక్కడ లో ఓల్టేజీ సమస్య బాగా పెరిందని, దీంతో ఇళ్లలోని విద్యుత్ ఉపకరణాలు కొన్ని కాలిపోతుండగా, మరి కొన్ని అసలు పనిచేయడం లేదని స్థానికులు వాపోయారు. ఈ సమస్యను పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని కోరగా ఎమ్మెల్యే తక్షణమే స్పందించి మంగళవారం విద్యుత్ అధికారులతో మాట్లాడి 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్, కరెంటు పోల్స్ నాటించి అక్కడ లైన్ లాగారు. దీంతో బంగారమ్మ గుడి కాలనీ కైలాసగిరి కాలనీ నందు నెలకొన్న సమస్య పరిష్కారం అయ్యింది. అక్కడ స్థానికులు మాట్లాడుతూ మా సమస్యను ఎంతో మంది అధికారులతో మొరపెట్టుకున్నా ఇంతవరకు ఎవరు పట్టించుకోలేదని, కనీసం వచ్చి చూడనూ లేదు అని వాపోయారు. సమస్యను చెప్పిన వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన క్యాలెండర్ ను ప్రారంభించిన నాయకులు



**ఘట్ కేసర్, జనవరి 7 (నిఘా న్యూస్):** పోచారం మున్సిపాలిటీ పరిధిలోని బలరాం టెంట్ హౌస్ నూతన క్యాలెండర్ ను ప్రారంభించిన పోచారం మున్సిపాలిటీ నాయకులు. పోచారం మున్సిపాలి పరిధిలోని రాజీవ్ గృహకల్ప అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వుల్లెంగల బలరాం మంగళవారం ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని గట్టు మైసమ్మ ఆలయం వద్ద పూజలు నిర్వహించి 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పోచారం మున్సిపాలిటీ కౌన్సిలర్లు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులకు శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ బలరాం అనే వ్యక్తి ఒక క్రమశిక్షణ గల వ్యక్తి అని, ఆయన టెంట్ హౌస్ బిజినెస్ చేస్తూ పది మందికి ఆదర్శంగా నిలుస్తున్నాడని పలువురు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ కౌన్సిలర్లు మెట్టు బాల్రెడ్డి, సింగిరెడ్డి సాయిరెడ్డి, బాలగోని వెంకటేష్ గౌడ్, చింతల రాజశేఖర్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్, మాజీ వార్డ్ మెంబర్ రమేష్, వర్మ యువ నాయకులు శ్రీధర్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు

### రోడ్డు పనులను పరిశీలించిన డిప్యూటీ మేయర్



**కుత్బుల్లాపూర్, జనవరి 7 (నిఘా న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 20వ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో కేకేఎం ఫేస్-1 నుంచి ఫేస్-5 వరకు కోటి 20లక్షల రూపాయలతో జరుగుతున్న సీసీ రోడ్ పనులను డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, కాసాని సుధాకర్, గాజుల సుజాత, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, మునిసిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ నాణ్యతలో రాజీ లేదని,సీసీ రోడ్లు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలని కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. అవకతవకలు జరిగితే సహించేది లేదని స్పష్టంగా కాంట్రాక్టర్ కు చెప్పారు. ఈ కార్యక్రమం నాయకులు, మునిసిపల్ అధికారులు డీఈ వసంత, దాసయ్య, ఏఈ ప్రవీణ్, ఇంజినర్ శివ, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్, సత్యం వ్యాలీ, సత్యం హైట్స్, జయ దీపిక అపార్ట్మెంట్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పిఆర్ టియు క్యాలెండర్ ఆవిష్కరణ

### హాజరైన మండల విద్యాధికారి రాజిరెడ్డి



**ముస్తాబాద్, జనవరి 7 (నిఘా న్యూస్):** మూస్తాబాద్ మండల కేందంలోని బాలుర పాఠశాలలో ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పిఆర్ టియు) టీఎస్ క్యాలెండర్ మండల విద్యాధికారి రాజిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి జిల్లాలోనే మండల పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయా సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులు ఉత్తీర్ణత శాతంతో పాటు క్రమశిక్షణ కలిగిన విద్యను అందించాలని కోరారు. అలాగే మండల అధ్యక్షుడు గుమ్మడి బాలకిషన్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే పి ఆర్ సి అమలు చేయాలని, జీవో 317 ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను స్థానిక జిల్లాకు బదిలీలు చేసి పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లించాలని, అమ్మ ఆదర్శ పాఠశాలల స్కావేంజర్ నిధులు త్వరగా చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శివశంకర్, స్వామి, ఉపాధ్యాయులు కిషన్, ఫ్రవీందర్, ఆనందం, రాజిరెడ్డి, పద్మ, యాదగిరి, శ్రీకాంత్, షాదుల్, అమృత్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మద్రామాయణం భారతీయుల జీవనాడి

### పారుమంచాలలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు




**జూపాడుబంగ్లా, జనవరి 7 (నిఘా న్యూస్):** శ్రీమద్రామాయణం భారతీయుల జీవనాడి అని, మానవీయ విలువలకు పట్టం కట్టిన శ్రీమద్రామాయణం యావత్ సృష్టి ఉన్నంతవరకు ఆదర్శంగానే నిలుస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, జూపాడుబంగ్లా మండలం, పారుమంచాల గ్రామంలో వెలసిన శ్రీ రామాలయం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాల ప్రారంభం సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం తితిదే ధర్మాచార్యులు ఆమంచి వేంకటేశ్వర్లు చేసిన శ్రీమద్రామాయణం మానవీయవిలువలు అనే అంశంపై ప్రవచించారు. ఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షుడు పాల రాముడు, పి.శివారెడ్డి, పి.లోకేశ్వర రెడ్డి, కె.జనార్ధన రెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు పి.రామచంద్రుడు, పాపయ్య చారి, సి.చెన్నప్ప ఎస్.వెంకటస్వామి, వి.హరి, నాయుడు, సి.వెంకట రమణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను చెల్లించి అభివృద్ధికి తోడ్పడండి

### పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి






**ఘట్ కేసర్, జనవరి 7 (నిఘా న్యూస్):** ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను చెల్లించాల్సిందేనని పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం రెవిన్యూ విభాగం రివ్యూ మీటింగ్ చైర్మన్ అధ్యక్షతన జరిగింది. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల ప్రజలు ప్రతి ఒక్కరు ఇంటి పన్ను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. మున్సిపాలిటీలో ఉన్నటువంటి విద్య సంస్థలు అయినటువంటి శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల, రాక్ వుడ్ కలర్ పాఠశాల పన్నులు పూర్తిగా కట్టకపోవడంతో మున్సిపాలిటీ అభివృద్ధికి భంగం కలిగిస్తున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకొని పూర్తిస్థాయిలో పన్నును కట్టించాలని సూచించారు. దీనికి తోడు మున్సిపాలిటీలో కొత్తగా విలీనమైనటువంటి ఐదు గ్రామ పంచాయతీలలో ఇంటి పన్ను కట్టించే విధంగా స్థానిక నాయకులు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వీరారెడ్డి రెవెన్యూ అధికారులు కిరణ్ సాయిరాజ్ , వార్డు ఆఫీసర్లు, బిల్లు కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కమీషనర్ ను కలిసిన కార్పొరేటర్ నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, జనవరి 7 (నిఘా న్యూస్):** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తారానగర్, రాజీవ్ గృహకల్ప, గోపినగర్, నెహ్రూనగర్, బాపునగర్ పలు కాలనీలలో నూతన సీసీ రోడ్లు, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ జిహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి కి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జిహెచ్ఎంసి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్పొరేటర్ జోనల్ కమీషనర్ తో మాట్లాడుతూ డివిజన్ లోని పలు చోట్ల సీసీ రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కొన్ని చోట్ల చాలా ఏళ్ల క్రితం వేసిన రోడ్లు దెబ్బతినడం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఆయా కాలనీలలో నూతన సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని వివరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన కాంగ్రెస్ నేతలు



**ఇల్లందు. జనవరి 7 (నిఘా న్యూస్):** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు ఇల్లందు మండలంలోని పలు గ్రామాలనుండి ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ మండల రాము మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ మండల రాము మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు సుదిమల్ల మాజీ సర్పంచ్ కల్తీ పద్మ మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ పులి సైదులు ప్రసన్న కుమార్ యాదవ్ మాజీ సర్పంచ్ తాటి రాంబాబు రాగబోయిన గూడెం మాజీ సర్పంచ్ రాము. మాజీ ఎంపీటీసీ బియ్యని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం




**చిలుకానగర్, జనవరి 7 (నిఘా న్యూస్):** శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈనెల 8వ తేదీ బుధవారం 11 కెవి మల్లికార్జున నగర్ లీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖ చిలుకానగర్ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మల్లికార్జున నగర్, నయగూడ, కుమ్మరి కుంట, చిలుకానగర్, న్యూ రాంనగర్, శివాలయం ఏరియా, ప్రభుత్వ పాఠశాల ప్రాంతం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏ ఈ వినయ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

బాగ్ అంబర్ పేట్ తురాబ్ నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాన్ని డివిజన్ కార్పొరేటర్ పద్మ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ పిల్లలకు ఇస్తున్న ఆహారాన్ని ఆమె పరిశీలించారు. నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని కార్పొరేటర్ సూచించారు.



*-అంబర్ పేట్ జనవరి 7(నిఘా న్యూస్):*

## నేడు శ్రీకాకుళం జడ్పీ బడ్జెట్ సమావేశం



**శ్రీకాకుళం, జనవరి 7 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా ప్రజా పరిషత్‌లో 2024-25 సంవత్సరం సవరణ బడ్జెట్, 2025-26 సంవత్సరం అంచనా బడ్జెట్‌ను ఆమోదించేందుకు జిల్లా ప్రజా పరిషత్ నూతన సమావేశ మందిరంలో నేడు ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈఓ శ్రీధర్ రాజా ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చ జరగనుందని అన్నారు. జిల్లా అభివృద్ధికి కేటాయించిన నిధుల వివరాలు ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. సమావేశానికి ఆహ్వానం అందిన ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని కోరారు. సమావేశంలో భాగంగా ఒకటవ స్థాయి సంఘం సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

## మానసిక ఒత్తిడి పై విద్యార్థులకు అవగాహన

### మానసిక వైద్య నిపుణులు డా.ప్రవీణ్ కుమార్



**ముస్తాబాద్, జనవరి 7 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సి పాఠశాల, జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు మానసిక ఒత్తిడి పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ హాజరై విద్యార్థులు పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడిని ఎలా అధిగమించాలో వివరించారు.ఎలా చదవాలి, ఏ విధంగా మానసిక ఒత్తిడి నుండి బయట పడాలో మెలుకువల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ గీతాంజలి ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడు రోజుల రాజన్న ఆదాయం సుమారు కోటి 30 లక్షలు

### వేములవాడ ఆలయ కార్యనిర్వహణాధికారి వినోద్ రెడ్డి



**వేములవాడ, జనవరి 7 (నిఘా న్యూస్):** వేములవాడ రాజన్న హుండీ లెక్కించగా ఏడు రోజులకు రూ.కోటి,28లక్షల,78 వేల,106 రూపాయలు. (1,28,77,106, రూపాయలు) బంగారం 305 గ్రాములు, వెండి 8 కిలోల 200 గ్రాములు, హుండీ లెక్కింపు నందు కార్యనిర్వహణాధికారి వినోద్ రెడ్డి ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ ఏ ఈ ఓ లు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీఎఫ్, హోమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు. ఇట్టి హుండీ కౌంటింగ్ నందు శివ రామకృష్ణ భజన మండలి వారు హుండీ లెక్కింపు లో పాల్గొన్నారు.

## పాకాల సిఐ గా సుదర్శన్ ప్రసాద్ బాధ్యతలు



**చంద్రగిరి, జనవరి 7 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల పోలీస్ స్టేషన్ లో పాకాల సిఐ గా సుదర్శన్ ప్రసాద్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. పోలీస్ సిబ్బంది, పలువురు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సి.ఐ సుదర్శన్ ప్రసాద్ మాట్లాడుతూ తిరుపతి ఎస్పీ ఆఫీస్ వి.ఆర్ నుంచి బదిలీపై పాకాల సిఐగా మంగళవారం బాధ్యతలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.చట్టం దృష్టిలో అందరూ సమానులేనని, ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో ఎక్కడైనా కోడిపందాలు, పేకాట,అ సాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# బాలలను బడికి పంపించాల్సిందే

- బాలలతో పనిచేయించే యజమానులపై కేసుల నమోదు
- మేడ్చల్ అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



**మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 7 (నిఘా న్యూస్):** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధికారులు ఆపరేషన్ స్మైల్ కార్యక్రం కార్యక్రమం చేపట్టారు. మంగళ వారం కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య తిథిగా స్థానిక సంస్థల అదునపు కలెక్టర్ రాధిక గుప్తా పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అందరి తో సమన్వయంతో బాలల రక్షణకు వారి భద్రతకు సహకారం అందించాలని కోరారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత మాట్లాడుతూ 14 సంవత్సరాల లోపు ఉన్న బాల కార్మికులు గాని పనిచేస్తూ బాలలను వివిధ పారిశ్రామిక వాడల్లో గాని పిల్లల భిక్షాటన గాని అక్రమ రవాణా, బాలల నిర్వ స్థితి ప్రాంతాల నుంచి కాపాడి, వారికి విముక్తి కల్పించాలని, బాలలకు వెలుగులు నింపాలని అన్నారు. బాలల చేత పనిచేసుకుంటున్న యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ రామ్మోహన్ మాట్లాడుతూ బాలల రక్షణ, వారి సంరక్షణ కోసం జనవరి ఒకటవ తేదీ నుండి నుంచి 31 వరకు నిరంతరం అందుబాటులో ఉంటామని ఆపరేషన్ స్మైల్-XI నిర్వహించడం వలన బాలలకు ఎంతగానో తోడ్పడినందిస్తుందని తెలియజేశారు. ఇందులో వివిధ శాఖల అధికారులు సైబరాబాద్ రాచకొండ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు, డిఎం అండ్ హెచ్ఓ అధికారి రఘునాథ స్వామి, రెవిన్యూ అధికారులు, బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ నాగమణి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎండి ఇంతియాజ్ రహీం, జిల్లా బాలల పరిరక్షణ విభాగ సభ్యులు, చైల్డ్ లైన్ సభ్యులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పట్టబద్రుల ఎమ్మెల్సీగా గెలిపించండి

### న్యాయవాదులను అభ్యర్థించిన సర్దార్ రవీందర్ సింగ్



**వేములవాడ, జనవరి 7 (నిఘా న్యూస్):** వేములవాడలో బార్ అసోసియేషన్ హాల్లో న్యాయ వాదులను కలిసి 2025 మార్చి నెలలో జరిగే కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. మంగళవారం వేములవాడ బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులను కలిసి ఓటు అభ్యర్థించిన ఆయన మాట్లాడుతూ గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో తక్కువ మెజారిటీతో ఓడిపోయానని, పట్టభద్రుల హక్కులకై మండలిలో పోరాడుతానని, న్యాయవాదిని అయిన నన్ను గెలిపించాలని న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల గౌడ్, పొత్తూరు అనిల్ కుమార్, విద్యాసాగర్ రావు, కొడిమ్యాల పురుషోత్తం, పెంట రాజ్ కుమార్, కందుల క్రాంతి కుమార్, కటకం జనార్ధన్, బొడ్డు గంగరాజు, బొజ్జ మహేందర్, గుడిసె సుదర్శన్, బొజ్జ నరేష్, సాగరం శ్రీధర్ తదితరులున్నారు.

# కోరుకొండ గంటలమ్మ జాతరకు బిజెపి నేత విరాళం



**గోకవరం, జనవరి 7 (నిఘా న్యూస్):** కోరుకొండ గ్రామంలోని శ్రీ గంటాలమ్మ అమ్మవారి 21వ వారోత్సవాలు, సంక్రాంతి జాతర సంబరాలను ఈ నెల 13 తేదీ నుంచి 16 తేదీ వరకు నాలుగు రోజులు పాటు ఆలయ కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు. అమ్మవారి వారోత్సవాలకు విరాళం కోసం ఆలయ కమిటీ సభ్యులు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావును కోరారు. ఈ మేరకు స్పందించిన ఆయన అమ్మవారి వారోత్సవాలు, సంక్రాంతి జాతర సంబరాలు, అన్న సంతర్పణ నిమిత్తం లక్షా 25 వేల రూపాయలు భారీ విరాళం ప్రకటించారు. ఇందులో భాగంగా తొలిత 25 వేల రూపాయల నగదును సోమవారం రాత్రి గోకవరం సీఎండీ కార్యాలయం వద్ద కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధి, నూతన ఆలయాల నిర్మాణానికి కోట్ల రూపాయలు విరాళాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్నదొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, మందపాటి సతీష్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులు సీతారాముడు, వెంకట సాయికుమార్, నరసింహమూర్తి, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 25 న ఓటరు దినోత్సవం

### ఘనంగా నిర్వహించాలన్న ట్రైనీ కలెక్టర్ గరిమనరుల




**నారాయణపేట, జనవరి 7 (నిఘా న్యూస్):** ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించాలని జిల్లా ట్రైనీ కలెక్టర్ గరిమనరుల ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో 15వ జాతీయ ఓటర్ దినోత్సవంపై సమీక్ష నిర్వహించారు. పండుగ వాతావరణం లో కార్యక్రమం చేపట్టాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. 40 పోలింగ్ స్టేషన్లో 40 మంది బిఎల్వోలు ప్రతి పోలింగ్ స్టేషన్లో ప్రతి వార్డులో ర్యాలీ నిర్వహించాలన్నారు. అలాగే మండల స్థాయి జిల్లా స్థాయిలో ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. ర్యాలీ అనంతరం ప్రతిజ్ఞ ఉంటుందని తెలిపారు. ఎపిక్ కార్డు పంపిణీ, పోస్టర్ బ్యానర్లు ఏర్పాటు చేయడం గ్రామపంచాయతీలలో టామ్ టామ్ చేయించి ఓటర్స్ డే గురించి తెలుపాలన్నారు. పాఠశాల కళాశాల స్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహించాలి అన్నారు. రంగోలి ర్యాలీలు నిర్వహించి వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రామచందర్ డీఈవో, డిఐఈఓ డిపిఆర్ఓ, డిప్యూటీ సీఈవో, ప్రిన్సిపాల్స్, తాసిల్దారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో పొలం పిలుస్తుంది రా కార్యక్రమం



**బెల్లంకొండ, జనవరి 7 (నిఘా న్యూస్):** మండలంలో ని మాచాయపాలెం, వెంకటాయపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో కంది మిరప, పొగాకు పంటలను సందర్శించడమైనది. ఈ కార్యక్రమంలో వి.హనుమంతరావు సహాయ వ్యవసాయ సంచాలకులు క్రోసూరు వారు రబి లేత కంది మొగ్గ పూతదశలో ఉన్న చీడ పురుగులు ఆశించకుండా ఐదు శాతం వేపగింజల కాషాయం లేదా వేప నూనె పిచికారి చేయుట వలన తల్లి రెక్కల పురుగులు పైరుపై వాల కుండా, గుడ్డు దశలు నిర్ములన, లార్వ దశలు వృద్ధి చెందకుండా పంటను కాపాడుకోవచ్చని తెలిపారు. మారుక ఆకు చుట్టు పురుగు, శనగ పచ్చ పురుగు ఆశించినచో నివారణకు గాను స్పైనోశాడ్ 60 మి లీ ఎకరాకు చొప్పున పిచికారి చేసుకోవాలని సూచించినారు. వ్యవసాయ అధికారి డి.కృష్ణయ్య పొగాకులో ఆకు మచ్చ నివారణకు గాను జినెబ్, లేదా మాంకోజెబ్ ఎకరాకు 500 గ్రాములు చొప్పున పిచికారి చేసి నివారించు కోవాలని లేని యెడల ఆకు నాణ్యత తగ్గుతుందని తెలిపినారు. కందిలో వేరుకుల్లుడు తెగులు ఆశించి అక్కడక్కడా మొక్కలు వడలి ఎండిపోవుచున్నవి. నివారణకు గాను టి.విరిడి 2 కెజిలు, 90 కె జి ల పశు వుల ఎరువు, 10 కె జి ల వేప పిండితో కలిపి చెట్టు నీడలో 10 రోజులు సీలింద్రం వృద్ధి చేసి సాళ్ళలో తేమ ఉన్నపుడు ఏద బెట్టు కోవాలని సూచించినారు. మిరపలో మిడ్జి ఈగ ఆశించి బుడ్డకాయలు ఏర్పడుతున్నవి. వాటి నివారణకు గాను మెయిడెన్ లేదా ఇండ్యూరర్ 400 మి.లీ.ఎకరాకు చొప్పున పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు ప్రత్యుష, బహుళ ప్రయోజన విస్తరణ అధికారి రహమతుల్లా, సుబ్బారావు, సాంబయ్య, మేళం శ్రీరామ మూర్తి, యల్లయ్య, తదితర రైతులు పాలుగోన్నారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



పద్మశాలి టౌన్ షిప్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ

**కాప్రా, జనవరి 7 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధి పద్మశాలి టౌన్ షిప్ లో స్థానిక కార్పొరేటర్ శిరీషతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కాసం మహిపాల్ రెడ్డి, డీఈ బాలకృష్ణ, ఏఈ కీర్తి, పద్మశాలి టౌన్ షిప్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, భరత్, చంద్ర శేఖర్ రెడ్డి, మురాలి, గణేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ అమృత



**నల్లకుంట, జనవరి 7 (నిఘా న్యూస్):** నల్లకుంట డివిజన్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించి అర్హులైన వారందరిని ఎంపిక చేయాలని డివిజన్ కార్పొరేటర్ వై.అమృత జిహెచ్ఎంసి ఉన్నతాధికారులను కోరారు. మంగళవారం జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ రవికిరణ్, అంబర్ పేట సర్కిల్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్ లను కార్పొరేటర్ కలిసి వినతి పత్రాన్ని సమర్పించి లిస్టును అందజేశారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో కొందరి పేర్లు ఇంతవరకు అప్డేట్ కాలేదని, సర్వే నిర్వహించే సమయంలో వారి పేర్లను పరిగణలోకి జాబితాలో నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా వెజిటేబుల్ మార్కెట్, న్యూ నల్లకుంట తదితర ప్రాంతాల్లో కొత్త రోడ్ల కోసం నిధులను మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించాలని కార్పొరేటర్ కోరారు. అలాగే రోడ్డు ప్రమాదాల స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని కోరారు.

## మహిళా ఉద్యోగులకు క్రీడల పోటీలు



**బెల్లంకొండ జనవరి 7 (నిఘా న్యూస్):** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంలోని క్రోసూరు పిహెచ్సి లో మహిళా ఉద్యోగులకు ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను వైద్యాధికారులు డాక్టర్ ధనుష్ డాక్టర్ సిరి చందన లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా శాంసన్ మాట్లాడుతూ కబాడీ క్రికెట్ త్రాడు లాగుడు బాల్ బ్యాట్మెంటన్ మొదలైన పోటీలు మహిళా సిబ్బందికి నిర్వహించారు. విజేతలకు వైద్యాధికారుల చేతుల మీదగా ఈనెల11వ తేదీ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## నిరసన పేరుతో బిజెపి కార్యకర్తలపై కాంగ్రెస్ దాడి తగదు

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ రెడ్డి



**ముస్తాబాద్, జనవరి 6 (నిఘా న్యూస్):** నిరసన పేరుతో భారతీయ జనతా పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు రాళ్లతో దాడి చేసి కార్యకర్తలను గాయ పరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని పార్టీ నాయకులు అహంకారంతో రౌడీల్లా ప్రవర్తిస్తూ బిజెపి కార్యాలయం పై దాడులు చేయడం అవివేకమని ఇలాంటి పిచ్చి వేషాలు వేస్తే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా చేతకాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవస్థలను అడ్డుపెట్టుకొని గుండాల మాదిరిగా వ్యవహరించడం తగదని సూచించారు. మరొకసారి ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే తరిమి తరిమి కొడతామని, సంఘ విద్రోహ శక్తులతో పోరాడి నిలిచిన చరిత్ర గల భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ముందు మీ వేషాలు పనిచేయవని ధ్వజమెత్తారు. బిజెపి కార్యాలయంపై దాడి చేసిన వారిని చట్టపరంగా శిక్షించాలని పోలీసులను కోరారు.

## వాహనాల తనిఖీలో పట్టుబడిన గంజాయి

### ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు




**వలిగొండ, జనవరి 7 (నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో సోమవారం వలిగొండ రామన్నపేట ప్రదాన రహదారిలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా హెూండా షైన్ బైక్ పై అనుమానాస్పదంగా వెళుతున్న ఇద్దరు వ్యక్తులను ఆపి తనిఖీ చేశారు. వారి వద్ద నుండి 3,760 గ్రాముల గంజాయి తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిని విచారించగా రామన్నపేట మండలం తుమ్మలగూడెం గ్రామానికి చెందిన కుంచం విజయ్ కుమార్, వలిగొండ గ్రామానికి చెందిన సిరిగిరి బోయాజ్ లుగా గుర్తించి వారి వద్ద నుండి గంజాయి స్వాధీనం చేసుకొన్నారు. రామన్నపేట సీఐ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపారు. అదేరోజు గంజాయితో తప్పించుకపోయిన వ్యక్తిని మంగళవారం పట్టుకోని విచారించగా వలిగొండ మండలం టేకుల సోమవారం గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్ గా గుర్తించి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## ఉద్యమకారుల కల నెరవేరేనా..?

### ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసేదెప్పుడు



**భువనగిరి, జనవరి 7 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగాలు చేసిన ఉద్యమకారుల కలనెరవేరేనా అని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి సంఘీశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం ఎందుకు ఆలస్యం జరుగుతుందోనని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీ 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి హామీ నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన అన్నారు త్యాగాలు ఉద్యమకారులు లేనిదే రాష్ట్రం రాలేదు అనేది గుర్తించుకోవాలని, అలాంటి త్యాగాలు చేసిన వారిని నిర్లక్ష్యం చేయడం తగదని ఆయన అన్నారు.

## డిగ్రీ కళాశాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ అవగాహన సదస్సు




**కీసర, జనవరి 7 (నిఘా న్యూస్):** జాతీయ రహదారి భద్రత మాసమైన కీసరలో స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో డ్రంకెన్ అండ్ డ్రైవ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాచపూడి నిర్వహించారు. ఈ కార్యక్రమంకు అర్జున్ ఇన్స్పెక్టర్, సీఐ, పి ఎస్ నర్సింహారావు, ఏ ఎస్ఐ పి.సోమనాథం, వి.రవి కుమార్, బి లక్ష్మీనారాయణ, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, రాచకొండ కమిషనరేట్ అధికారులు పాల్గొని కీసర మండల కేంద్రంలోని శ్రద్ధ, స్ఫూర్తి కళాశాల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. దేశవ్యాప్తంగా రోజూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు జాగ్రత్తలు వివరించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ట్రిబుల్ రైడింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్ అంశాల వారిగా విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎండి మధార్, నర్సింహులు, మేడ్చల్ నియోజకవర్గ జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గణేష్, బీఆర్ ఎస్ కీసర గ్రామ శాఖ సుమన్ బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## సిబిఆర్ క్రికెట్ టోర్నమెంట్ విజేత జీలుగుమిల్లి జట్టు



**జీలుగుమిల్లి, జనవరి 7 (నిఘా న్యూస్):** నిత్యం వివిధ పనులలో తమ జీవనాన్ని కొనసాగిస్తున్న జీలుగుమిల్లి యువత, క్రికెట్ మైదానంలో దుమ్ము లేపారు. పోలవరం నియోజక వర్గ శాసన సభ్యులు చిర్రి బాలరాజు జన్మదినం, సంక్రాంతి పండగ సందర్భంగా జీలుగుమిల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సిబిఆర్ క్రికెట్ టోర్నమెంట్ ఎంతో ఘనంగా జరిగింది. నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల నుంచి సుమారు 50 టీమ్ లు, ప్రతి టీమ్ అద్భుతమైన ప్రదర్శనలు చేశారు. ఎంతో పోటా పోటీగా ఆడగా చివరకు బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి జట్ల మధ్యన తీవ్ర పోటీ నెలకోంది. ఈ ఉత్కంఠమైన ఆటలో మొదట బుట్టాయిగూడెం టీమ్ బ్యాటింగ్ చేసి 53 పరుగులు తీయగా, తరువాత జీలుగుమిల్లి టీమ్ తమ బ్యాటింగ్ తో అటు ప్రేక్షకులను, ఇటు రాజకీయ నాయకులు అలరిస్తూ, అతి తక్కువ ఓవర్ లో అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శించి సులువుగా విజయాన్ని కైవసం చేసుకున్నారు. ఈ ఫైనల్ మ్యాచ్ చూడటానికి వచ్చినా నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు, జిల్లా కార్యదర్శి కరాటం సాయి, జిల్లా నాయకులు నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డమణుగు రవికుమార్, కూటమి నాయకులు గెలుపొందిన జీలుగుమిల్లి జట్టుకు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల ఆటగాళ్ళు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూనియర్లకు అధ్యక్ష పదవి ఇస్తే..

- సీనియర్లు వారి కింద ఎలా పనిచేస్తారు..?
- 45 ఏళ్లు పైబడిన వారికి నో ఛాన్స్..!
- పార్టీ అధిష్టాన వర్గం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్న సీనియర్లు
- అంబర్ పేట్ డివిజన్ బిజెపి అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ



**అంబర్ పేట, జనవరి 7 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ డివిజన్ బిజెపి అధ్యక్ష పదవి కోసం ఆ పార్టీ నేతల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా అధిష్టాన వర్గం డివిజన్ కు కొత్త అధ్యక్షుడిని నియమించే దిశగా కసరత్తు చేస్తోంది. ప్రస్తుత డివిజన్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న నాగభూషణ చారి పదవి కాలం ముగియడంతో అధ్యక్ష పదవిని చేజిక్కించుకోవడానికి సీనియర్లు తమ వంతు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం అధ్యక్ష పదవికి కోసం పార్టీ సీనియర్ నేతలు జూలూరీ తిరుపతి గుప్తా, బండారి రాజు నేత, మైలారం రాజు, భాస్కర్ గౌడ్, మాణిక్ ప్రభు ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్ లతో మాజీ మంత్రి కృష్ణాయాదవ్ శిష్యుడు దయాకర్ యాదవ్ లు పోటీ పడుతున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా ఉంటే రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో కార్పొరేటర్ టికెట్టును అడిగే అవకాశం ఉంటుందనే నమ్మకంతో సీనియర్ నేతలు పోటీ పడుతున్నారు. సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా డివిజన్ పార్టీ పరిశీలకుడు రాష్ట్ర బిజెపి నాయకుడు కన్నె రమేష్ యాదవ్ బూత్ స్థాయి నాయకులను, కార్యకర్తలతో సమావేశమవుతూ ఇప్పటికే వారి అభిప్రాయాలను సేకరించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు సూచించిన నేతల పేర్లను ఆయన అధిష్టాన వర్గానికి పంపించినట్లు తెలిసింది. అయితే ఈ సారి 45 ఏళ్లు పైబడిన నేతలను అధ్యక్ష పదవిలో నియమించేందుకు పార్టీ అధిష్టాన వర్గం సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. 30-40 ఏళ్ల వయసున్న నేతకే అధ్యక్ష పదవిని కట్టబెట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. అధిష్టాన వర్గం నిర్ణయాన్ని పార్టీ సీనియర్ నేతలు వ్యతిరేకిస్తున్నారు. గత కొన్నేళ్లుగా పార్టీ అభివృద్ధి కోసం శాయశక్తుల కృషి చేస్తున్న తమను పక్కన పెట్టడం ఎంతవరకు సమంజసమని వారు అధిష్టాన వర్గాన్ని ప్రశ్నిస్తున్నారు. పార్టీ సీనియర్లమైన తమలో ఒకరికి అధ్యక్ష పదవిని ఇవ్వాలని వారు కోరుతున్నారు. జూనియర్లకు అధ్యక్ష పదవి ఇస్తే వారి కింద తాము ఎలా పనిచేయాలని సీనియర్లు ప్రశ్నిస్తున్నారు. అధ్యక్షుడిగా ఎవరిని నియమించాలో అనే విషయమై అధిష్టాన వర్గం నిర్ణయం తీసుకునే ముందు వెనక ముందు ఆలోచించాలని వారు కోరుతున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్ రావుల ఆశీస్సులు ఉన్న నేతకి డివిజన్ అధ్యక్ష పదవి దక్కే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

## క్యాన్సర్ నివారణకు మొబైల్ స్క్రీనింగ్ యూనిట్

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.రఘునాథ స్వామి




**దుండిగల్, జనవరి 7 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మొబైల్ మహిళా క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్‌ను ప్రారంభించారు. దీని ద్వారా ఉచిత రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ అవగాహనా కార్యక్రమం జరుగుతుంది. గ్రాన్యుల్స్ ఇండియా లిమిటెడ్ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కార్యక్రమం క్రింద, ఎఐజి హాస్పిటల్స్‌తో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం దుండిగల్ గండిమైసమ్మ మండలంలోని గగిల్లాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగింది. ప్రారంభోత్సవ సభలో డాక్టర్ టి.రఘునాథ్ స్వామి మాట్లాడుతూ మహిళల్లో అధికంగా కనిపించే రొమ్ము క్యాన్సర్‌ను తొందరగా గుర్తించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. మొబైల్ మహిళా క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ గ్రామీణ వెనుకబడ్డ ప్రాంతాల్లో మహిళలకు రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం అవసరమైన సదుపాయాలను అందజేస్తుందని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ ప్రారంభ దశలోనే క్యాన్సర్‌ను గుర్తించి, తగిన వైద్యం అందించడం ద్వారా ఆరోగ్య సేవలను మెరుగుపరచడమే లక్ష్యమని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఈ ఉచిత సేవను ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రాన్యుల్స్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమా చిగురుపాటి మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా విజయవంతమైన చికిత్సకు అవకాశాలు మెరుగుపడతాయని, అలాగే మహిళలు తమ ఆరోగ్యం పట్ల చైతన్యంగా ఉండాలని సూచించారు. ఏఐజి హాస్పిటల్స్‌లో కన్సల్టెంట్ బ్రెస్ట్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ప్రగ్యా చిగురుపాటి మాట్లాడుతూ, ఈ మొబైల్ యూనిట్ జిల్లా వ్యాప్తంగా అనేక మహిళలకు స్క్రీనింగ్ కన్సల్టేషన్ అందించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు, రిమోటు ప్రాంతాల్లో కూడా ఈ సౌకర్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమానికి దుండిగల్ మున్సిపల్ చైర్మన్ శంభిపూర్ కృష్ణ, గగిల్లాపూర్ కౌన్సిలర్ అరుణ నాగరాజు, మల్కాజ్‌గిరి డివిజన్ డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శోభారాణి, డిస్ట్రిక్ట్ ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ సరస్వతి, దుండిగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వర్ణలతతో పాటు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు హాజరయ్యారు.

## డిగ్రీ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస పాఠాలు




**ఉప్పల్, జనవరి 7 (నిఘా న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో ఇంపాక్ట్ ఫౌండేషన్ నుండి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వ్యక్తిత్వ వికాస నిపుణులు మోహన్ పాటిల్, మాచనపల్లి బాపూరావ్ లు ఎన్ఎస్ ఎస్ వాలంటీర్లు, విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. నిజాయితీ చిత్తశుద్ధి, విశ్వాసం, కలిసి పని చేసేలా ఇతరులను ప్రేరేపించడం, లక్ష్యం ఏర్పాటు చేసుకోవడం, నిబద్ధత, అభిరుచి, నిర్ణయం తీసుకోవడం, జవాబు దారీతనం, బృందంగా పనిచేయడం, ఆవిష్కరణ, ధైర్యం, వినయం తాదాత్మ్యం వంటి లక్షణాలను నొక్కి చెప్పడం ద్వారా నాయకత్వ లక్షణాలను వివరించారు. కార్యక్రమంలో సభాధ్యక్షులు ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, కార్యక్రమ సమన్వయ కర్త ఎన్ఎస్ఎస్ పిఓ కార్యక్రమ అధికారి జె.విశ్వనాథ్ కుమార్, డా.సిహెచ్ సత్యనారాయణ, పి.వెంకటేశ్వర్లు, భాగ్యరేఖ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ లో అభివృద్ధి పనులు ప్రారంభం

### నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి



**నాగారం, జనవరి 7 (నిఘా న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెం.16 లోని ఈస్ట్ హనుమాన్ నగర్ కాలనీ లో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టుతున్న సి సి రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగారం మునిసిపల్ వివిధ వార్డులలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ప్రజలకు సేవ చేసిన నాయకులకు ఓటమి ఉండదని, నిరంతరం ప్రజలలోనే వుంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్ పర్సన్ బండారి మల్లేశ్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ బాదనపురం శ్రీనివాస్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి పరులను వదిలిపెట్టొద్దు

### కాంగ్రెస్ నేత కానుగంటి రాజు



**హైదరాబాద్, జనవరి 7 (నిఘా న్యూస్):** అవినీతిపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు మంచి పరిణామమని అని కాంగ్రెస్ సీనియర్ లీడర్, కాంగ్రెస్ నాయకుడు కానుగంటి రాజు అన్నారు. హెచ్ఎండీఎలో జరుగుతున్న అవినీతిపై గత కొన్ని సంవత్సరాల నుంచి అవినీతిపై పోరాటం చేస్తున్న కానుగంటి రాజు గతంలో 500 కోట్ల స్కాం జరిగిందని 2020-21లో లోకాయుక్త, ఏసీబీ, విజిలెన్స్ డిపార్ట్ మెంటులో అరవింద్ కుమార్ టీంపై ఫిర్యాదు చేయడం జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వెలుగులోకి తీసుకోవడం జరిగింది. గతంలోని అన్ని దర్యాప్తు సంస్థలకు కానుగంటి రాజు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అవినీతిని వెలికి తీయడం అభినందనీయమన్నారు. అవినీతిపరులను ఏ కోణాన వదిలిపెట్టేది లేదని కానుగంటి రాజు పేర్కొన్నారు.

## ఆరోగ్య కేంద్రానికి అదనపు నిధులు మంజూరు చేయండి

### మంత్రి రాజన్న ను కోరిన ఎమ్మెల్యే శంకర్



**షాద్ నగర్, జనవరి 7 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని 30 పడకల కేశంపేట్ ప్రభుత్వ ఆసుపత్రికి అలాగే షాద్ నగర్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రికి అదనపు నిధులు మంజూరు చేయగలరని అరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నరసింహని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. కేశంపేట మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న 30 పడకల ఆసుపత్రికి అదనంగా 22.80 లక్షల రూపాయలు కేటాయిస్తే ఉపయోగంలోకి వస్తుందని తెలిపారు. అలాగే షాద్ నగర్ లో నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ ఆసుపత్రికి అదనంగా 5.31 కోట్ల రూపాయలు కేటాయిస్తే మార్చురి, మోడ్రన్ కిచెన్,మెకానికల్ లాండ్రి,కాంపౌండ్ వాల్,సీసీ రోడ్డు,పార్కింగ్ షెడ్,బయో మెడికల్ వేస్టేజి భవనం లాంటి నిర్మాణాలు పూర్తి అవుతాయని తెలిపారు.కేశం పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, షాద్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణం పూర్తి అయితే నియోజకవర్గంలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించటానికి మార్గం సుగమం అవుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గారి అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన మంత్రి గారి వెంటనే అదనపు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# రాజన్న సొమ్మును పైసా కూడా వృధా కానివ్వను

- నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం
- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, జనవరి 7 (నిఘా న్యూస్):** వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో 33 లక్షల విలువ గల 33 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను, 8 లక్షల 2 వేల విలువ గల 21 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలంలోనే బిఆర్ఎస్ వారు 10 సంవత్సరాలలో చేయలేని పనులను చేసుకుంటూ ముందుకు పోతున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వంలో చేస్తున్న పనులను చూసి జీర్ణించుకోలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని పది సంవత్సరాలు అధికారంలో ఉండి ముంపు గ్రామాల ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదన్నారు. మేము 4696 ముంపు గ్రామాల ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు కింద ఇస్తే మిగతావి ఎందుకు ఇయ్యలేదని అంటున్నారే మీ హయాంలో ఒక్క ఇల్లు కూడా ఎందుకు ఇవ్వలేక పోయారని ఏటా 100 కోట్లు ఇస్తానని మీ నాయకుడు రాజన్నకే శఠగోపం పెట్టాడన్నారు. రాజన్న ఆలయ విస్తరణ, రోడ్ల వెడల్పు, అన్నదాన సత్రం నిర్మాణం, ముంపు గ్రామాలకు ఇందిరమ్మ ఇల్లు వంటి కార్యక్రమాలు చూసి ఓర్వలేకే ఇంటి పత్రికలో రోత పుట్టించే రాతలు రాస్తున్నారు. పిచ్చిపిచ్చి కథనాలు రాస్తూ కేటీఆర్ మెప్పు పొందాలని చూస్తున్నారని మిగతా ప్రభుత్వం హయాంలో వారు రాజన్న కోడెలను వ్యాన్లలో కుక్కి పంపారు. రాజన్న కోడెలను రైతులకు ఇచ్చే సంస్కృతి తీసుకువచ్చిందే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. మళ్లీ మళ్లీ చెబుతున్న రాజన్న సొమ్మును, పైసా కూడా వృధా కానివ్వనని అన్నారు. మొన్నటి రోజున మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేటీఆర్ మాట్లాడుతున్న బిఆర్ఎస్ భవన్ కు ప్రభుత్వం ఎకరా ఇస్తే రెండు ఎకరాలు కబ్జా అయిందని చెప్పడం జరిగిందని పేర్కొన్నారు. మీరు మీ అనుచరులు ప్రైమ్ లొకేషన్ లో కబ్జాలు చేశారని ఇదివరకే చెప్పడం జరిగింది. మళ్లీ రోత పుట్టించే రాతలు రాస్తూ సమాధానం చెప్పలేదు అనడం మీకే చెల్లిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో మేము ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తే ఓర్వలేక వ్యక్తిగతంగా రాతలు రాస్తున్నారు. మీ వాలకం చూస్తే ఆడలేక ఓడ మధ్యలో అనుచందన మారింది. కొదురుపాకలో ప్రజా సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు ఇస్తే దానిపై కూడా రాజకీయాలు చేస్తున్నారని ఒక బీసీ బిడ్డ ఎమ్మెల్యేగా గెలిచి ఎమ్మెల్యేకు దరఖాస్తులు ఇస్తే చూసి ఓర్వలేక పోతున్నారని సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు ఇస్తే తప్పేంటి. నువ్వు చిన్నప్పుడు ఆడుకున్న అమ్మమ్మ ఊర్లో ఒక బీసీ బిడ్డకు దరఖాస్తులు ఇస్తే చూసి ఓర్వలేక పోతున్నారని మేము ప్రజలకు జవాబు దారితనంగా పనిచేస్తున్నాం. 1000 కోట్ల అభివృద్ధి ఎక్కడ అంటున్నారే ఆనాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 700 కోట్లతో వివిధ పనులకు శంకుస్థాపన చేశారు. కావాలంటే శిలాఫలకాలను వెళ్లి చూడాలని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పనులకు 325 కోట్లను ప్రభుత్వం కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. నేను రాజకీయాల కతీతంగా మన ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నారు. చేతిలో బందీ అయిన తెలంగాణ ఏడు లక్షల కోట్ల అప్పులోకి నెట్టారు. గతంలో సంవత్సరానికి 6 వేల కోట్ల వడ్డీ కడితే దొర గారి నిర్వాకం వల్ల నెలకు 6 వేల కోట్ల వడ్డీ కట్టే పరిస్థితి ఏర్పడ్డాయని అయినా కూడా సంక్షేమం అభివృద్ధి ఎక్కడ కూడా ఆపడం లేదన్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్లకు ఉచిత కరెంటు, గల్ఫ్ లో మరణించిన వారికి ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వడం రైతుల రైతు కూలీల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం పాటుపడుతుంది అన్నారు. రాష్ట్రంలో భూమిలేని సుమారు 15 లక్షల కూలీలకు 12 వేలు ఇవ్వడం జరుగుతుందని అర్బన్ మండలంలో రెండు కోట్ల 60 లక్షల ఈజీఎస్ నిధులు కేటాయించడం జరిగిందని ఈ ప్రాంత సమస్యలు తెలిసిన వాడిగా ప్రజలందరికీ తోడుగా ఉండి వాటిని పరిష్కారానికి కృషి చేస్తున్న అన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**వేములవాడ, జనవరి 7 (నిఘా న్యూస్):** రాజన్నసిరిసిల్ల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ తో కలిసి కలెక్టరేట్ లో నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్ అండ్ బీ రోడ్లు, పంచాయతీ రోడ్ల వద్ద ఉన్న, మున్సిపాలిటీ పరిధిలో గల ఆక్రమణలను పూర్తిస్థాయిలో తొలగించాలని, రోడ్లమీద వాహనాలు పార్కింగ్ చేయకుండా తగు చర్యలు చేపట్టాలని చూడు అధికారులను ఆదేశించారు. ప్రధాన కూడళ్లలో, అప్రోచ్ రోడ్డుల వద్ద స్పీడ్ బ్రేకర్లు లేనందున అధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాంటి ప్రదేశాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయుటకు పార్కింగ్ స్థలాలు, ఫూట్ ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేసి సంబధిత అధికారులకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదాల నివారణకు ప్రస్తుతం రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్లపై వ్యూ అంతరాయం కలగకుండా పిచ్చి మొక్కలు పూర్తిస్థాయిలో తొలగించాలని, పెద్దగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలని, ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో రేడియం సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుతూ రావాలని, దాని కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అంతర్గత ప్రాంతాల్లో జరిగే ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని రోడ్డు మరమ్మత్తు ప్రాంతాల్లో శ్రద్ధ వహించాలని, అవసరమైన చోట డివైడర్లు స్పీడ్ బ్రేకర్లు,స్పీడ్ కంట్రోల్ లైట్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు భద్రతా ప్రమాణాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో జంక్షన్ రోడ్ల వద్ద అవసరమైన స్పీడ్ బ్రేకర్, రంబల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని, సరుకు రవాణా వాహనాలు ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, జిల్లాలోని ప్రతి విద్యాసంస్థలో రోడ్డు భద్రత



ప్రమాణాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. హెల్మెట్ ధరించక పోవడం, త్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ప్రతి వారం ఒకరు చనిపోతున్నారని, దిని నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సూచిస్తూ జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే తంగళ్ళపల్లి, తిప్పాపూర్ క్రాస్ రోడ్, గంభీరావుపేట్, కోనరావుపేట ముస్తాబాద్, చందుర్తి, బోయినపల్లి, కోదురుపాక జంక్షన్ వంటి 13 ప్రదేశాల్లో బ్లాక్ స్పాట్ లను గుర్తించి అక్కడ రోడ్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా ప్రమాద నివారణ చర్యలు సూచించే గోడ ప్రతులు, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఆర్ అండ్ బీ.ఈ.ఈ. వెంకట రమణయ్య, జిల్లా రవాణా అధికారి లక్షన్, మున్సిపల్ కమిషనర్లు, లావణ్య,అన్వేష్, పి.అర్.ఈఈ సుదర్శన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి పంచాక్షరి, ఆర్.టి.సి, డి.ఎంలు, నేషనల్ హైవేస్ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గోన్నారు.

## ఎస్సీ కులగణనపై అభ్యంతరాల స్వీకరణ

### ఈనెల 12వ తేదీ వరకు ఫిర్యాదులు చేయవచ్చు

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, జనవరి 7 (నిఘా న్యూస్):** ఎస్సీ కులగణనపై నిర్వహిస్తున్న అభ్యంతరాల (ఆడిట్ ప్రక్రియ) స్వీకరణ గడువును జనవరి 12వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు.జనవరి 7వ తేదీతో గడువు ముగియ నుండటంతో మరొక 5 రోజులు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ఓపీ విధివిధానాలు తెలుపుతూ ప్రభుత్వం 265 నంబరు జీవో విడుదల చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జనవరి 12వ తేదీ వరకు కులగణనపై నిర్దేశిత ప్రాంతాల్లో సంబంధిత అధికారులు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. స్వీకరించిన వివరాలను ఆన్లైన్ ప్రక్రియ ద్వారా జనవరి 16వ తేదీ వరకు అధికారులు నమోదు చేస్తారని, అనంతరం అన్ని తనిఖీలు పూర్తి చేసి తుది కులగణన సర్వే వివరాలను జనవరి 20వ తేదీన గ్రామ, వార్డు సచివాలయాల వద్ద విడుదల చేస్తారని వెల్లడించారు. మండల ప్రత్యేక అధికారులు సంబంధిత ప్రక్రియను పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు.

## పాఠశాల విద్యార్థులను అభినందించిన సిపి




**వరంగల్, జనవరి 7 (నిఘా న్యూస్):** మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం చేపట్టిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు. మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం సంగెం జిల్లా పరిషత్తు హై స్కూల్ విద్యార్థులు డ్రాయింగ్ టీచర్ ఈశ్వర్ సహకారంతో సే నో టూ డ్రగ్స్ అనే నినాదంతో పనికి రాని కాగితాలతో రూపొందించిన ప్రచార సామాగ్రిని పోలీస్ కమిషనర్ సీపీ కార్యాలయంలో పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చిన్నారులు ప్రయత్నం అభినందనీయమని, పాఠశాల స్థాయి నుండి మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ కు అఖిలేష్ మద్దతు



**న్యూఢిల్లీ, జనవరి 7 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీకి ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ షాక్ ఇచ్చారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. ఢిల్లీ ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని ఆప్నకు మరోసారి రావాలని గతంలోనూ ఆయన ఆకాంక్షించారు. తమకు మద్దతిచ్చినందుకు కేజీవాల్ ధన్య వాదాలు తెలిపారు. యూపీతో సరిహద్దును పంచుకొనే ఢిల్లీలో అఖిలేశ్ మద్దతు తమకు లాభం చేకూరుస్తుందని ఆప్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## సుప్రీంను ఆశ్రయించిన కెటిఆర్

### నేడోరేపో విచారణకు వచ్చే అవకాశం

**హైదరాబాద్, జనవరి 7 (నిఘా న్యూస్):** ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మాజీ మంత్రి కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు మంగళవారం కొట్టివేయడంతో ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లారు. బీఆర్ఎస్ న్యాయవాదుల బృందం కేసును సుప్రీంకోర్టులో ÷ల్ చేసింది. బుధవారం లేదా గురువారం కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని కేటీఆర్ తరఫు న్యాయవాదులు చెబుతున్నారు. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ హైకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే దీనిపై విచారణ చేసిన కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది, ఇవాళ తాజాగా ఆయన వేసిన క్వాష్ పిటిషన్‌ను రద్దు చేస్తూ తీర్పు చెప్పింది. అంతేకాకుండా అంతకుముందు కేటీఆర్‌ను అరెస్టు చేయవద్దంటూ రెండుసార్లు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సైతం న్యాయస్థానం ఎత్తివేసింది. దీంతో కేటీఆర్‌ను అరెస్టు చేసే అవకాశాలు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టును కేటీఆర్ ఆశ్రయిచారు. మరోవైపు సుప్రీంకోర్టును కేటీఆర్ ఆశ్రయిస్తారని ముందుగానే పసిగట్టిన తెలంగాణ ప్రభుత్వం ఆయన కంటే ముందే ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేసింది. తమ వాదనలు వినకుండా కేటీఆర్ పిటీషన్‌పై ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దంటూ సర్కార్ కేవియట్ దాఖలు చేసింది. దీంతో సుప్రీంకోర్టును కేటీఆర్ ఆశ్రయించినప్పటికీ వెంటనే మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశాలు తక్కువగా ఉండనున్నాయి. తెలంగాణ ప్రభుత్వ వాదనలు విన్న తర్వాతే సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది.

## రక్తం.. ప్రాణాలను కాపాడే దివ్య ఔషధం

### రక్త నిధి అధికారిణి డాక్టర్ నాదిరా సుల్తానా



**వికారాబాద్, జనవరి 7 (నిఘా న్యూస్):** అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించడానికి రక్తం దివ్య ఔషధంలా ఉపయోగపడుతుందని రక్త నిధి అధికారిణి డాక్టర్ నాదిరా సుల్తానా వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య, (హెచ్. ఓ. డి,) హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ అధికారిణి, ప్రభుత్వ వైద్య విద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మ మాలిని, అసోసియేట్ ప్రొఫెసర్ పాథాలాజి డాక్టర్ ఎం లావణ్య ఆధ్వర్యంలో రక్త నిధి కేంద్రంలో రక్తాన్ని ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. రక్త ప్రాముఖ్యతను వివరించారు. ప్రసవ సమయంలో రక్తహీనతతో ఉన్న గర్భవతులకు రక్తం అవసరం పడుతుందని వెల్లడించారు. రహదారి ప్రయాణంలో ప్రమాదవశాత్తు గాయపడి రక్తం కోల్పోయిన ప్రజలకు, డెంగ్యూ వ్యాధిలో ప్లేట్ లెట్స్ సంఖ్య తగ్గిన వారికి, కిడ్నీ బాధితులకు, (సర్జరీ) శస్త్ర చికిత్స చేయు సమయంలో, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు రక్తం ప్యాకెట్లు ఎక్కించవలసి వస్తుందని వివరించారు. కావున రక్తనిధిలో రక్తం నిలువలు పెంచడానికి వైద్య శిబిరాలు నిర్వహించి, ఆరోగ్యవంతులైన యువకుల నుండి రక్తం సేకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. రక్తం అనేది కృతిమంగా తయారు కాదు. కావున ఆరోగ్యవంతులైన యువకుల రక్తం సేకరించి, రక్త గ్రూపును పరీక్షించి, ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషికి రక్తం ఎక్కించవలసి ఉంటుందని స్పష్టం చేశారు. కావున ఈ విషయాన్ని యువకులు దృష్టిలో ఉంచుకుని రక్తదాన శిబిరాలు నిర్వహించినప్పుడు రక్తదానం చేయాలని కోరారు. తద్వారా ఇతరుల ప్రాణాలు కాపాడిన వారు అవుతారని తెలిపారు. రక్త నిధి లో ఎల్లప్పుడూ రక్తం విలువలు ఉండేవిధంగా, నిల్వ ఉన్న రక్తం సరియైన ప్రమాణంలో (టెంపరేచర్) ఉష్ణోగ్రతలో ఉండే విధంగా రక్త నిధిని పరిశీలిస్తూ ఉండడం జరుగుతుందని అన్నారు. రక్త శిబిరాలు నిర్వహించినప్పుడు రక్తదానం చేయడానికి యువకులు అధిక సంఖ్యలో ముందుకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

- సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, జనవరి 7 (నిఘా న్యూస్):** సమాజంలో ఎంతో మంది ధనవంతులు ఉన్నారు కానీ ఉదార భావంతో సేవ చేయాలనే సదుద్దేశంతో సంపాదించే సంపాదనలో ఐదు శాతం సమాజ సేవకు ఖర్చు చేస్తే మన దేశం, రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని బిజెపి రాష్ట్ర నాయకులు, ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్ అన్నారు. స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మియాపూర్ డివిజన్ ప్రభుత్వ పాఠశాల, మక్తమాబుపేటలో పదవ తరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వం పెంపొందించుకొని, క్రమశిక్షణ, పట్టుదలతో ట్రస్టు అందిస్తున్న స్టడీ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకుంటే పదవ తరగతిలో మంచి మార్కులు సాధించవచ్చని, గొప్ప చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్లి సమాజానికి సేవ చేయాలంటూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగుల గౌడ్, మాణిక్ రావు, రాజేష్ గౌడ్, లక్ష్మణ్ ముదిరాజ్, గణేష్,రామకృష్ణారెడ్డి, కిరణ్, రాము సురేష్ మల్లేష్ రవికాంత్, మాన్యం పవన్ యాదవ్, ముఖేష్ గౌడ్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ఎత్తిపోతల.. ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయాలి

### ప్రాజెక్ట్ పనుల పురోగతి పై ఇర్రిగేషన్,రెవెన్యూ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జనవరి 7 (నిఘా న్యూస్):** సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనుల పురోగతిపై నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులు ఎంతవరకు పూర్తయ్యాయి, ఇంకా చేపట్టాల్సిన పనుల మ్యాప్ లను కలెక్టర్ పరిశీలించారు. సత్తుపల్లి ట్రంక్ పనులు, యాతాలకుంట టన్నెల్ పూర్తి,జూలూరుపాడు టన్నెల్ పనుల వివరాలు, పంప్ హౌస్ ల పరిధిలో డిస్ట్రిబ్యూటరీ కాలువల పరిస్థితి, పాలేరు నియోజకవర్గం లోని లింక్ కెనాల్ ఏర్పాటు పనులు, భూ సేకరణ, అటవీభూముల స్థితిగతులు, ఇతర శాఖల అనుమతుల గురించి అధికారులను వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.సీతారామ ప్రాజెక్టు పనులకు సంబంధించిన భూసేకరణ పూర్తి చేయాలని, అధికారులు భూనిర్వాసితులతో సంప్రదింపులు జరపి, మిగులు భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. అటవీ భూమలకు సంబంధించి ఆ శాఖ నుండి అనుమతుల దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు చివరి ఆయకట్టు వరకు నీళ్లు ఇచ్చే విధంగా పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఇర్రిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట జిల్లా ఊట్కూరు మండల కేంద్రంలోని పగిడిమరి గ్రామంలో మంగళవారం సూపర్వైజర్ అంజమ్మ గ్రామంలోని మూడు అంగన్వాడి కేంద్రం వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్లో రికార్డులను తనిఖీ చేసి వంట తీరును పరిశీలించారు.

*-నారాయణపేట, జనవరి 7 (నిఘా న్యూస్):*

## ఎంజీఎం సూపరిండెంట్ ను కలిసిన టీఎన్జీవోస్



**వరంగల్, జనవరి 7 (నిఘా న్యూస్):** టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ ఆధ్వర్యంలోఎంజీఎం ఆసుపత్రి ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ కిషోర్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణకు పెద్దదిక్కుగా ఉన్న ఎంజీఎం ఆసుపత్రి పేదలకు మరిన్ని వైద్య సేవలు అందించాలని ,ఇందులో భాగంగా ఉద్యోగులుగా మా వంతు తోడ్పాటును అందిస్తామని, ఎంజీఎం ఆసుపత్రి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ పేదలకు వైద్య సేవలు అందించడంలో ఉద్యోగుల పాత్ర చాలా కీలకమని మనమందరం కలిసికట్టుగా, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్ మురళి, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం ఉపాధ్యక్షులు దుర్గారావు వెలిశాల రాజు, గద్దల రాజు, సంయుక్త కార్యదర్శి వంగ రవీందర్ జిల్లా బాధ్యులు నాగేశ్వరరావు, నాగిరెడ్డి, బండారి రవికుమార్, శ్రీనివాస్, యాదగిరి, స్వరూప, సత్యనారాయణ, శైలజ, శ్రీధర్, సునీత, బిక్షపతి, గ్లోరీ తదితరులు పాల్గొన్నారు.



బాగ్ అంబర్ పేట్ గురువాయూర్ శ్రీకృష్ణ మందిరంలో మంగళవారం రాత్రి మహేశ్వరీ కత్తి స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజలో పాల్గొన్న భక్తులు.

*-అంబర్ పేట్, జనవరి 7 (నిఘా న్యూస్):*

## భారీ బందోబస్తు మధ్య పల్లె దవాఖాన ప్రారంభం

- కాంగ్రెస్ బిజెపి కార్యకర్తల మధ్య నినాదాల హెూరు
- హాజరైన ఎంపీ డీకే అరుణ, కాంగ్రెస్ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి





**మద్దూర్, జనవరి 7 (నిఘా న్యూస్):** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే ప్రభుత్వం పల్లె దవఖానలను ఏర్పాటు చేస్తుందని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, కాంగ్రెస్ పార్టీ కొడంగల్ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి అన్నారు. మంగళవారం మద్దూరు మండలంలోని జాదవరావ్ పల్లి, రేనివాట్ల గ్రామాల్లో రూ.22 లక్షలతో నిర్మించిన పల్లె దవఖానను వారు ప్రారంభించారు. పల్లె దవాఖాన ప్రారంభోత్సవానికి బిజెపి కాంగ్రెస్ కార్యకర్తలు ఒకే దగ్గర కలవడంతో ఇరు పార్టీల కార్యకర్తలు నినాదాలతో హెూరెత్తించారు. కొద్దిసేపు ప్రారంభోత్సవం దగ్గర బిజెపి కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది. భారీగా మోహరించిన పోలీసులు ఇరు వర్గాల కార్యకర్తలను చెదరగొట్టి పల్లె దవాఖానను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ ఇక నుంచి గ్రామాల్లోనే వైద్యం అందుబాటులో ఉంటుందని, అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రైవేట్ అస్పత్రులకు పోకుండా ఎమర్జెన్సీ వైద్యం కూడా ఇక్కడే అందించనున్నారని ఆమె తెలిపారు. ఇద్దరు డాక్టర్లు,ఏ ఎన్ ఎం లు, ఆశ వర్కర్లు ఇతర సిబ్బందిని నియమించి మొత్తం 259 గ్రామ పంచాయతీలలో 59 పల్లె దావఖానాలు అందుబాటులోకి తెచ్చినట్టు తెలిపారు.గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం. ఇతర లోపాలు గుర్తించి మందులను ఇస్తారని, ఆశావర్కర్లు ఆరోగ్య సలహాలు సూచనలు చేస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరు పల్లె దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలనీ ఎంపీ సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టైమ్ స్లాట్ ప్రకారమే వైకుంఠ ద్వార దర్శనాలు: టీటీడీ



**తిరుమల, జనవరి 7 (నిఘా న్యూస్):** తిరుమలలో 10 రోజుల పాటు ప్రత్యేక దర్శనాలు రద్దు చేసినట్లు టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. ఈ నెల 10 నుంచి పది రోజుల్లో 7.5 లక్షల మందికి వైకుంఠ ద్వార దర్శనం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. 3వేల మంది పోలీసులు, 1500 మంది సిబ్బందితో భద్రత కల్పిస్తామని తెలిపారు. టైమ్ స్లాట్ ప్రకారమే వైకుంఠద్వార దర్శనాలకు రావాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ రోజుల్లో వీఐపీలు స్వయంగా వస్తే దర్శనం కల్పిస్తామని చెప్పారు.

## పెరగనున్న చలి తీవ్రత



**హైదరాబాద్, జనవరి 7 (నిఘా న్యూస్):** తెలంగాణలో రానున్న 4 రోజుల పాటు చలి తీవ్రత పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. జనవరి 8 నుంచి 11 వరకు ఉష్ణోగ్రతలు 5 డిగ్రీలు తగ్గుతాయని తెలిపింది. ఆదిలాబాద్, కొమురం భీం, మంచిర్యాల, మెదక్, నిర్మల్, సంగారెడ్డి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఉదయం వేళ పొగమంచు అధికంగా ఉండే అవకాశం ఉందని పేర్కొంది.

## ఆదర్శమవు తున్న సీనియర్ సిటిజన్ రామారావు సేవలు



**మల్కాజిగిరి, జనవర 7 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి గీతానగర్ కు చెందిన విశ్రాంత ఉద్యోగి రామారావు మానవ సేవే మాధవ సేవ అంటూ చేస్తున్న సేవలకు ఆయన మార్గ దర్శిగా మారుతూ అభి నందలు అందు కుంటున్నారు. మండే ఎండలకు మజ్జిగ తో చలివేంద్రం, చలికాలం దుప్పట్లు పంపిణీ చేస్తున్నారు. స్వయంగా తన టీమ్ తో కలిసి తిరుగుతూ చలిలో అవస్థలు పడుతున్న అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నారు. హైదరాబాద్ నగర ప్రధాన వీధులు, బస్ స్టాండ్స్, రైల్వే స్టేషన్స్ తిరుగుతూ చలికి వణుకుతూ ఇబ్బందులు పడుతున్న అభాగ్యుల గుర్తించి వెచ్చటి దుప్పటి అందజేస్తు అభినందనలు అందుకుంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం నగరంలో రాత్రి వేళల్లో తాము తిరిగి చలికి అవస్థలు పడుతున్న 250 మంది అభాగ్యులకు ఇప్పటి వరకు తన టీమ్ తో కలిసి దుప్పట్లు అందజేశాం అన్నారు. ఈ కార్యక్రమం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించింది అని ఆయన పేర్కొన్నారు. ఆనంద్, టీఎస్ఆర్ కిరణ్ కుమార్, విజయలక్ష్మి ఈ కార్యక్రమంలో ఉన్నారు.

బిజెపి నేతలు సిగ్గుపడాలి..

# ప్రియాంకపై వ్యాఖ్యలకు బిజెపి క్షమాపణ చెప్పాలి

### డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

**ఎర్రుపాలెం, జనవరి 7 (నిఘా న్యూస్):** ప్రియాంక గాంధీ పట్ల చేసిన అనుషిత వాక్యాలుపై బిజెపి కేంద్ర నాయకత్వం దేశానికి క్షమాపణ చెప్పాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.మంగళవారం ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో పర్యటిస్తున్న భట్టి విక్రమార్క మాట్లాడుతూ హైదరాబాదులో గాంధీ భవన్,బిజెపి కార్యాలయాలపై జరిగిన దాడులకు పాల్పడిన వారిని చట్టరీత్యా శిక్షిస్తామన్నారు. హైందవ సంస్కృతి, భారతీయ సంస్కృతి గురించి బాగా గొప్పలు మాట్లాడే బిజెపి నాయకులకు ప్రియాంక గాంధీపై చేసిన వ్యాఖ్యలు వినిపించలేదా అంటూ భట్టి ప్రశ్నించారు. ఢిల్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న రమేష్ బిదోరి ఇటీవల ఎంపీ ప్రియాంక గాంధీ పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మాట్లాడిన మాటలను భారతదేశంలో స్త్రీల పైన గౌరవం ఉన్న ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. అలాగే బీజేపీ కార్యాలయం, గాంధీభవన్ పై జరిగిన దాడులను ఉపేక్షించమన్న డిప్యూటీ సీఎం, రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ను పటిష్టంగా అమలు చేస్తామన్నారు. ఎవరు ఎవరిపై దాడులు చేసినా చట్టం తన పని తాను చేసుకుపోతుందని, అసెంబ్లీలో కూడా ఇదే విషయాన్ని చెప్పామన్న భట్టి. బీజేపీ కార్యాలయంపై యువజన కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని ఉప ముఖ్యమంత్రిగా తాను, పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ఖండించడం జరిగిందన్నారు. బీజేపీ కార్యాలయంపై



యువజన కాంగ్రెస్ నాయకులు కొంతమంది దాడి చేసిన విషయం, అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా తెలియదని, వారితో తాను ఇప్పుడే ఫోన్ లో మాట్లాడినట్లు భట్టి మీడియాకు తెలిపారు. కొంతమంది బీజేపీ నాయకులు దాడి గురించి వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారని, ముందుగా మీ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పండి. సంస్కృతి, సంస్కారం నేర్పండంటూ హితవు పలికారు. ప్రియాంక గాంధీ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలపై బీజేపీ కేంద్ర నాయకత్వం దేశానికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.దేశ సంస్కృతిని దిగజార్చే పరిస్థితి తెచ్చినందుకు బీజేపీ నాయకులు సిగ్గుపడాలన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన ఇందిరా, రాజీవ్ గాంధీ కుటుంబ సభ్యురాలు ప్రియాంక గాంధీ పై బీజేపీ నాయకుడు చేసిన అనుచిత వ్యాఖ్యలను దేశం పైన ప్రేమ, అభిమానం, స్త్రీల పైన గౌరవం ఉన్నవారు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు.ప్రియాంక గాంధీ పట్ల బీజేపీ నాయకుడు చేసిన అనుచిత వ్యాఖ్యలను రెండు రోజులుగా కేంద్ర నాయకత్వం ఖండించక పోవడం విచారకరమన్న భట్టి, బిజెపి నాయకుడు చేసిన వ్యాఖ్యలను జీర్ణించుకోలేక తాత్కాలిక ఆవేశంతో కొంతమంది యువజన కాంగ్రెస్ నాయకులు బిజెపి కార్యాలయం పైన దాడి చేయడాన్ని ఖండిస్తున్నానన్నారు. రాజకీయ పార్టీల కార్యాలయంపై దాడులు చేయడం గాంధీ సిద్ధాంతాన్ని అనుసరిస్తున్న కాంగ్రెస్ పార్టీ సంస్కృతి కాదన్న భట్టి. అహింసా, గాంధేయ మార్గంలో ఎదుటివారి తప్పులను ఎత్తిచూపుతూ, ప్రజాస్వామ్యంగా ప్రజాక్షేత్రంలో దోషిగా నిలబెట్టడమే తప్ప భౌతిక దాడులను కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఎప్పుడూ ప్రోత్సహించదన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన భావ స్వేచ్ఛ హక్కును వినియోగించుకొని తమ భావాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, రాజకీయ పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడాన్ని ఖండిస్తున్నట్లు మరోమారు భట్టి పునరుద్ఘాటించారు. బిజెపి నేత రమేష్ బిదోరి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించకుండ, బీజేపీ నాయకత్వం కళ్లు మూసుకొని నిద్ర పోతుందా రెండు రోజులు అవుతున్న ఎందుకు ఖండించలేదు. రమేష్ బిదోరిని సస్పెండ్ చేసి ఉండాల్సిందని భట్టి సూచించారు.

# కోడిపందేలు, పేకాట ఆడితే వదిలిపెట్టేది లేదు



### అశ్వారావుపేట ఎస్ఐ యయాతి రాజు

**అశ్వారావుపేట, జనవరి 7 (నిఘా న్యూస్):** పండగ వేళ సంప్రదాయాల పేరుతో అసాంఘిక కార్యకలాపాలు కోడిపందేలు,పేకాట ఆడితే వదిలిపెట్టేది లేదని అశ్వారావుపేట ఎస్ఐ యయాతి రాజు హెచ్చరించారు. ముఖ్యంగా కోడిపందాలు, పేకాటపై కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. సంక్రాంతి పండగ దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలో భాగంగా మూడు సంవత్సరాల నుండి పేకాట కోడిపందాల కేసులలో ఉన్న నిందితులను, కోడి కత్తులు తయారు చేయు,కోడికత్తులు కట్టేవారిని అలాగే పేకాట రాయుళ్లను మొత్తం 70 మందిని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో రాబోయే సంక్రాంతి పండుగ ఉద్దేశించి వారికి మంగళవారం కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.వారు మళ్లీ భవిష్యత్తులో కోడిపందాలు,పేకాటలలో పాల్గొనకుండా వారిని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి బైండోవర్ చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎటువంటి కోడిపందాలు కానీ, పేకాటకాని నిర్వహించకూడదని ఒకవేళ నిర్వహించినచో వారిపై చట్టపరంగా తగు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు పేకాట,కోడి పందాల గురించి సమాచారాన్ని వెంటనే పోలీసులకు డయల్ 100 ద్వారా కానీ,లేదా అశ్వారావుపేట ఎస్సై ఫోన్ నెంబర్ 8712682062 కి గాని కాల్ చేసి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

# నేపాల్ సరిహద్దుల్లో భారీ భూకంం

### భూకంప తీవ్రతతో 36 మంది మృత్యువాత

**న్యూఢిల్లీ, జనవరి 7 (నిఘా న్యూస్):** నేపాల్-టిబెట్ సరిహద్దుల్లో భారీ భూకంపం వచ్చింది. భూకంప తీవ్రతతో 36మంది మరణించినట్లు ప్రాథమిక సమాచారం. మంగళవారం ఉదయం ఇక్కడ భూకంపం సంభవించడంతో రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.1గా రికార్డు అయింది. కొన్ని క్షణాల పాటు ప్రకంపనలు రావడంతో ప్రజలు తీవ్ర భయాందోళనతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు పెట్టారు. ఈ విపత్తుతో ఇప్పటి వరకు సుమారు 36 మంది చనిపోయిగా మరో 38 మంది తీవ్రంగా గాయపడినట్లు చైనా అధికారిక మీడియా తెలిపింది. మృతుల సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉందని చెప్పుకొచ్చింది. కాగా, నేపాల్-టిబెట్ సరిహద్దుకు 93 కిలోమీటర్ల దూరంలో ఉన్న లబుచె ప్రాంతంలో ఉదయం 6.35 గంటలకు ఈ భూకంపం ఏర్పడిరది. టిబెట్‌లోని షిజాంగ్‌లో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు నేపాల్ అధికారులు తెలిపారు. దీని తీవ్రతతో నేపాల్ రాజధాని కాఠ్‌మాండూ సహా పలు జిల్లాల్లో భూ ప్రకంపనలు నెలకొన్నాయి. ఈ ప్రకంపనల ధాటికి ప్రజలు భయంతో బయటకు పరుగులు పెడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక, ఈ భూ ప్రకంపనలతో భారత్‌లోని ఉత్తరాది రాష్ట్రాలపై కూడా స్వల్పంగా కనిపించింది. ఢల్లీ-ఎన్‌సీఆర్, పశ్చిమ బెంగాల్, బిహార్ సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించినట్లు తెలుస్తుంది. అటు చైనా, భూటాన్, బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాల్లోనూ భూ ప్రకంపనలు సంభవించినట్లు టాక్. డ్రాగన్ కంట్రీలో భూకంప తీవ్రత 6.8గా నమోదు అయింది. కాగా, నేపాల్‌లో తరచూ భారీ భూకంపాలు వస్తుంటాయి.

## మురుగు సమస్యకు పరిష్కారం



**బెల్లంకొండ, జనవరి 7 (నిఘా న్యూస్):** మండలంలోని ఎస్బిఐ బ్యాంక్ వెళ్లే ప్రధాన రహదారి లో లెవెల్ లో ఉండటంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న సైడ్ కాలువలు హై లెవెల్ ఉండటంతో మురుగు నీరు రోడ్డుపైకి వస్తూ, రోడ్డంతా మురుగు మయంగా మారి ఆ ప్రాంతమంతా దుర్వాసనత వెద జల్లుతుంది. ఈ వ్యవహారంపై స్పందించిన తెదేపా రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి పిఎస్కే మస్తాన్ షరీఫ్, సర్పంచ్ గడిపర్తి జ్యోతి సముద్రం మాజీ సర్పంచ్ సయ్యద్ జాని మంగళవారం నూతన రోడ్డు నిర్మాణం కోసం పనులను ప్రారంభించారు. ఇన్నేళ్లకు మురుగు రోడ్డుకు మోక్షం కలుగుతుండటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు కేంద్రం తక్షణ సాయం



**న్యూఢిల్లీ, జనవరి 7 (నిఘా న్యూస్):** రోడ్డు ప్రమాద బాధితుల కోసం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కొత్త పథకాన్ని ప్రకటించారు. ప్రమాదం జరిగిన 24 గంటల్లో పోలీసులకు సమాచారం ఇచ్చిన తర్వాత బాధితులకు చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.1.5 లక్షలు కేంద్రం తక్షణమే అందజేస్తుందని తెలిపారు. హిట్ అండ్ రన్ కేసులో మరణిస్తే రూ.2 లక్షలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టును కొన్ని రాష్ట్రాల్లో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టామని తెలిపారు.

పర్యాటక కేంద్రంగా ఎర్రుపాలెం..

# అడవులు, గుట్టలను వినియోగిస్తూ ఎకో టూరిజం అభివృద్ధి

### ఎర్రుపాలెంలో జమలాపురం అటవీ పార్క్ కు శంకుస్థాపన చేసిన భట్టి


**ఎర్రుపాలెం, జనవరి 7 (నిఘా న్యూస్):** ఇండియా టూరిజం మ్యాపులో ఎర్రుపాలెం మండలానికి ప్రత్యేక స్థానం కల్పించేలా పర్యాటకంగా మండలాన్ని అభివృద్ధికి పటిష్ట ప్రణాళికలు తయారు చేస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం ఉప ముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండలంలో పర్యటించి 5 కోట్ల 83 లక్షలతో చేపట్టిన జమలాపురం అటవీ పార్క్ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, చాలా సంవత్సరాల నుంచి జమలాపురం దేవాలయ పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రజలు ఆకాంక్షించారని, దీనిని దృష్టిలో ఉంచుకొని గతంలో జమలాపురం చెరువు ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసుకున్నామని, చెరువు కట్ట మీద రోడ్డు వెడల్పు చేసుకుని, గుట్ట మధ్య నుంచి రేమిడిచెర్ల వరకు రోడ్డు వేసుకున్నామని అన్నారు.ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత వెంటనే జమలాపురం చెరువు, పక్కన కాటేజ్ కోసం పర్యాటక శాఖచే ప్రణాళికలు తయారు చేశామని అన్నారు.అటవీ శాఖ పరిధిలో ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని ప్రత్యేకమైన ఆదేశాలు జారీ చేశామని అన్నారు. అడవులను ధ్వంసం చేయకుండా దానిని ఆస్వాదిస్తూ బతికేందుకు అవసరమైన కాటేజి అభివృద్ధి చేస్తే టూరిజం పెరుగుతుందని, దీనివల్ల స్థానిక ప్రజలకు ఆదాయం మెరుగు అవుతుందని అన్నారు.టూరిజం అభివృద్ధి కావడం వల్ల ఇక్కడ వ్యాపారాలు బాగా జరుగుతాయని అన్నారు. ఆరు నెలల్లో అటవీ పార్క్ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అన్నారు.బుచ్చిరెడ్డి పాలెం గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో ఇద్రీనమ్మ చెరువు దగ్గర కూడా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తూ,నాగార్జునసాగర్ నుంచి లింక్ చేసి అక్కడ ఎప్పుడూ నీళ్ళు ఉండే





విధంగా, కాటేజ్, పార్క్, భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అంతర్జాలం ద్వారా ప్రచారం చేస్తే ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి ఆహ్లాదకరంగా ఇక్కడ గడుపుతారని అన్నారు.గతంలో త్రాగునీటి సరఫరా పనులు చేసే సమయంలోనే ఐదు ఎకరాలు అధికంగా స్థలం సేకరించామని, ప్రస్తుతం ఆ స్థలం పార్క్ పర్యాటక ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడుతుందని అన్నారు. లక్ష్మీపురం నుంచి వచ్చే ప్రజలకు అక్కడ రింగ్ రోడ్డు మాదిరి ఉండేలా చేస్తున్నామని అన్నారు.జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కూడా ఆస్కారం ఉంటుందని అన్నారు. జిల్లాలో మారుమూల మండలం ఎర్రుపాలెం అని, ఇక్కడ అధికంగా మనకు ప్రకృతి పరంగా అందమైన గుట్టలు అడవి ఉంది కాబట్టి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసుకోవాలని, దీనివల్ల ఉద్యోగాలు, సంపద వస్తాయని అన్నారు.మన మండలానికి వచ్చే పర్యాటకులు అతిధులతో సమానమని, వారిని గౌరవంగా చూసుకుంటే మన ప్రాంతం అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని,ఇక్కడికి వస్తే బాగా చూసుకుంటారు అనే పేరు రావాలని అన్నారు.మండలంలోని అడవి, చెరువులే మన ఆస్తి అని వీటిని మనం సంరక్షించుకోవాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ డిజైన్ నుంచి తుది అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన వరకు ప్రజలకు ఉపయోగపడే విధంగా, జమలా పురం ఆలయానికి వచ్చే భక్తులు ఆహ్లాదంగా గడిపేలా ఉపముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు.పార్క్ శంకుస్థాపన కార్యక్రమానికి చాలా రోజుల నుంచి అధికారులు పడిన శ్రమ ఫలితమని అన్నారు. ఖమ్మం నగరంలో వారానికి దాదాపు 5 వేల మంది ప్రజలు వెలుగు మట్ల అర్బన్ పార్క్ కు వచ్చి సరదాగా గడుపుతున్నారని అన్నారు. ప్రకృతిని కాపాడటం మన సంస్కృతిలో భాగమని, ప్రకృతితో కలిసి, మెలిసి అభివృద్ధి సాధించాలని అన్నారు. కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ భీమా నాయక్ మాట్లాడుతూ, అటవీని సంరక్షిస్తూ ఇక్కడ ఆహ్లాదకరమైన పరిస్థితులు ఏర్పాటు చేసేందుకు అర్బన్ పార్క్ కార్యాచరణ తయారు చేయడం జరిగిందని అన్నారు.ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ పార్క్ ఉండే విధంగా నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్,ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎఫ్డివో మంజుల,ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు రేపు డ్రోన్ల వినియోగంపై నిషేధం




**విశాఖపట్నం, జనవరి 7 (నిఘా న్యూస్):** ప్రధానమంత్రి మోడీ పర్యటన సందర్భంగా ఈనెల 7, 8 తేదీల్లో ఆయా ప్రాంతాల్లో డ్రోన్ల వినియోగాన్ని నిషేధించారు. ఈ మేరకు నగర పోలీసులు డ్రోన్ కెమెరాల యజమానులకు నోటీసులు జారీ చేశారు. మంగళ బుధవారాల్లో ప్రధాని సభ జరిగే ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానం వద్ద కాకుండా ఆయన పర్యటించే పరిసర ప్రాంతాలకు ఐదు కిలోమీటర్ల పరిధిలో డ్రోన్లను వినియోగించరాదని స్పష్టం చేశారు.

# పోలీసు కుటుంబాలను ఓదార్చిన ముఖ్యమంత్రి

**మావోయిస్టుల మందు పాతరలో మృతులకు నివాళులు**





**చింతూరు, జనవరి 7 (నిఘా న్యూస్):** చతిస్గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా కుట్రూ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం మావోయిస్టులు మందుపెట్టి డి ఆర్ జి జవాన్లను, ఒక డ్రైవర్ ను హత మార్చిన సంగతి పాఠకులకు విధితమే. మంగళవారం చతిస్గడ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, డిప్యూటీ సీఎం విజయ శర్మ, మంత్రి కేదార్ కశ్యప్ జిల్లా కేంద్ర మైన దంతివాడ పోలీస్ హెడ్ క్వార్టర్స్ చేరుకొని అమరులైన జవాన్లకు తొలుత శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాలను బుజం తట్టి ఓదార్చారు. జవాన్ల అంతిమ యాత్రకు ముందు పార్థివ దేహం గల బాక్స్‌ను భుజాన ఎత్తు కున్నారు. ఆ సమయంలో ఆ ప్రాంతమంతా విషాదం నెలకొంది.

# మాదాపూర్ గ్రీన్ కో ఆఫీస్‌లో ఏసీబీ సోదాలు

**ఏపీలోనూ గ్రీన్ కో అనుబంధ సంస్థల కార్యాలయాలపై ఏసీబీ దాడులు**




**శేరిలింగంపల్లి, జనవరి 7 (నిఘా న్యూస్):** మాదాపూర్‌లోని గ్రీన్కో కార్యాలయంలో ఏసీబీ మంగళవారం ఉదయం నుంచి సోదాలు నిర్వహిస్తోంది. గ్రీన్కో అనుబంధ సంస్థ ఏస్ నెక్స్ట్ జెన్ కంపెనీ ఆఫీసుల్లో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. రూ. 41 కోట్ల ఎన్నికల బాండ్ల కొనుగోలు వ్యవహారం లో అధికారులు ఆరా తీస్తున్నారు. మరో వైపు ఆంధ్రప్రదేశ్ లోనూ ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం, గన్నవరంలోని ఏస్ నెక్స్ట్ జెన్ కార్యాలయాలల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల బాండ్ల పేరిట రూ. 41 కోట్ల బీఆర్ఎస్‌కు ఇచ్చిన నేపథ్యంలో దానిపై ఆరా తీస్తున్నారు అధికారులు. గ్రీన్ కో, దాని అనుబంధ సంస్థలపై ఫోకస్ చేసింది. ఫార్ములా ఈ కారు రేసు ప్రమోటర్‌గా వ్యవహరించిన గ్రీన్ కో, ఏస్ నెక్స్ట్ జెన్ సంస్థల ఒప్పందాలపై ఆరా తీస్తోంది. గతంలో జరిగిన లావాదేవీలను సైతం పరిశీలిస్తోంది. సోదాల తర్వాత ఆ కంపెనీ ప్రతినిధులను ప్రశ్నిస్తోంది. అప్పటి ఒప్పందాలపై నోటీసులు జారీ చేయనుంది. ఆపై విచారణకు పిలిచే అవకాశముంది. దీనికి సంబంధించి ఇప్పటికే ఐపీఎస్ అధికారి దాన కిషోర్ నుంచి కీలక పత్రాలు తీసుకున్న ఏసీబీ. ఇంతకీ ఈ కంపెనీ డీటేల్స్‌లోకి ఒక్కసారి వెళ్దాం. పాతికేళ్ల కిందట హైదరాబాద్ కేంద్రంగా గ్రీన్ కో సంస్థ ఏర్పాటైంది.తక్కువ సమయంలో భారీ కంపెనీగా ఎదిగింది. ఈ కంపెనీ వాళ్లకు వ్యాపార వర్గాలతోపాటు రాజకీయ, సినీ ప్రముఖులతో సన్నిహిత సంబంధాలున్నాయి.ఈ కంపెనీ డైరెక్టర్‌గా అనిల్ ఉన్న సమయంలో ఆయన బ్రదర్ సునీల్ ఎన్నికల్లో ప్రజారాజ్యం, టీడీపీ, వైసీపీ నుంచి పోటీ చేసి ఓడిపోయిన సంగతి తెల్సిందే.గ్రీన్ కో సంస్థ పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో అనేక ప్రాజెక్టులు చేపట్టింది. వివిధ రాష్ట్రాల్లో ఆ కంపెనీ దక్కించుకున్న ప్రాజెక్టులు కలిపితే దాదాపు లక్ష కోట్ల వరకు ఉంటాయన్నది ఓ అంచనా. గడిచిన పదేళ్లు తెలంగాణలోని బీఆర్ఎస్ సర్కార్‌తో ఈ కంపెనీకి సన్నిహిత సంబంధాలున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# బతుకమ్మ కుంట ముమ్మాటికీ చెరువే..!

- ఎడ్ల సుధాకర్‌రెడ్డి పిటిషన్‌ను డిస్మిస్ చేసిన హైకోర్టు
- త్వరలో చెరువు పునరుద్ధరణకు హైడ్రా చర్యలు
- రెవెన్యూ సిబ్బందిని అభినందించిన హైడ్రా కమిషనర్

**హైదరాబాద్, జనవరి 7(నిఘా న్యూస్):** అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట పునరుద్ధరణపై హైడ్రాకు అనుకూలంగా హైకోర్టు తీర్పునిచ్చింది. మంగళవారం తుది తీర్పులో బతుకమ్మ కుంటగానే గుర్తించిన హైకోర్టుకుంట స్థలం తమదంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టి వేసింది. ఈ తీర్పుతో అగ్రిమెంట్ ఆఫ్ సేల్ మీద గత మూడు దశాబ్దాలుగా తనదిగా చెబుతున్న ఎడ్ల సుధాకర్‌రెడ్డికి కోర్టులో చుక్కెదురైంది.బతుకమ్మ కుంట చెరువు పునరుద్ధరణలో హైడ్రా చర్యలు సక్రమమేనంటూ తీర్పు చెప్పింది. అంబర్‌పేటలో బతుకమ్మ కుంటను పునరుద్ధరించాలంటూ కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు హైడ్రాను సంప్రదించడమే కాకుండా, సంబంధిత పత్రాలను కూడా అందజేసిన విషయం విధితమే.చెరువుల పునరుద్ధరణలో భాగంగా నవంబరు 13వ తేదీన అబర్‌పేటలోని బతుకమ్మ కుంటను సందర్శించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అదే రోజు పునరుద్ధరణకు హైడ్రా చర్యలు ప్రారంభించిన విషయం తెలిసిందే. హైడ్రా చర్యలపై ఎడ్ల సుధాకర్‌రెడ్డి నవంబర్ 14న కోర్టును ఆశ్రయించగా హైకోర్టు స్టే ఇచ్చింది. ఆ తర్వాత హైడ్రా , రెవెన్యూ, ఇరిగేషన్, సంబంధిత శాఖ అధికారులు సర్వే నంబరు 563 లో ఉన్న భూ రికార్డులను పరిశీలించి కోర్టులో కౌంటర్ దాఖలుచేయగా ఇరువైపుల వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ సీవీ భాస్కరరెడ్డి పిటిషనర్ ఎడ్ల సుధాకర్ రెడ్డికి ఈ భూమిపై ఎలాంటి హక్కులేదని తీర్పుచెప్పారు. అది బతుకమ్మ కుంటగానే నిర్ధారించారు. బతుకమ్మకుంటపైన 2017 సంవత్సరంలో హైకోర్టు డబుల్ బెంచ్ చెరువుగానే తీర్పును విలువరించింది. ఫిర్యాదుదారుడికి ఏమైనా హక్కుంటే సివిల్ కోర్టును ఆశ్రయించాలని సూచించింది. హైకోర్టు తీర్పు పట్ల హైడ్రా కమిషనర్ ఏవీరంగనాథ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరఫున సంబంధిత పత్రాలను కోర్టుకు సమర్పించి, అనుకూలమైన తీర్పు రావడంలో కృషి చేసిన హైడ్రా లీగల్ బృందంతో పాటు, రెవెన్యూ ఉద్యోగులను మంగళవారం హైడ్రా ప్రధాన కార్యాలయంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సన్మానించారు.




# ఆంధ్రకు ద్రోహం చేసిన ప్రధాని

- విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయనని ప్రకటించాలి
- ఆంధ్ర ప్రదేశ్ కు ప్రత్యేకహోదా ఇవ్వాలని డిమాండ్
- ప్రధాని విశాఖ పర్యటనకు 'రెడ్ కార్పేట్ పరచడం సిగ్గుచేటు
- ప్రధాని పర్యటనను నిరసిస్తూ సిపిఎం ధర్నా



**శ్రీకాళహస్తి, జనవరి 7 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రేణిగుంట - ఏర్పేడు మండలాల ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కె. హరినాథ్, కరీముల్లా మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన హామీలు, రాయలసీమ- ఉత్తరాంధ్ర వెనుకబడిన ప్రాంతాలకు నిధులు, పరిశ్రమలు, కడప ఉక్కు కర్మాగారం వంటి ఎన్నికల మేనిఫెస్టో హామీలను బిజెపి పార్టీ గాలికి వదిలేసిందని విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్న నినాదంతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును అమ్మకానికి పెట్టి ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆత్మ గౌరవం దెబ్బతినే విధంగా వ్యవహరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖ పర్యటన వస్తుంటే తెలుగుదేశం - జనసేన అధినేతలు 'రెడ్ కార్పోరేట్ తో స్వాగతం' పలుకుతున్న చంద్రబాబు - పవన్ కళ్యాణ్ కు సిగ్గు ఉందా, లేదా అని ప్రశ్నించారు. ఆంధ్రులకు ద్రోహం చేసిన నరేంద్ర మోడీ గో బ్యాక్, గో బ్యాక్ అంటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యురాలు రాజేశ్వరి, వెంకటరమణ, శివానందం, దిలీప్ భాష మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఈ గడ్డపై అడుగు పెట్టాలంటే ముందుగా ఐదు కోట్ల తెలుగు ప్రజలకు క్షమాపణ చెప్పి ఆంధ్రుల ఆత్మగౌరవమైన విశాఖ ఉక్కును కార్పోరేట్లకు అమ్మనని ప్రమాణం చేసిన తర్వాతే పర్యటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మురళి, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి సెల్వరాజ్, తారకరామనగర్ కార్యదర్శి సత్య శ్రీ, రేణిగుంట కార్యదర్శి ఈశ్వరమ్మ, కృష్ణ, రాజశేఖర్, పద్మమ్మ, కరీముల్లా, శివానందం, వెంకటరమణ, దిలీప్ భాషా, రేణిగుంట - ఏర్పేడు మండలాల ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కె. హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ లాంచింగ్ పేరుతో కృతిక ఇన్ఫ్రా డెవలపర్స్ మోసం

**ఐదు సంవత్సరాలు గడిచినా ఫ్లాట్స్ కట్టివ్వని వైనం**



**ఉప్పల్, జనవరి 7 (నిఘా న్యూస్):** ప్రీ లాంచింగ్ పేరుతో క్రీతిక ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ సుమారు 180 మంది కస్టమర్ల నుండి సుమారు 70 కోట్ల వరకు వసూలు చేసి మోసం చేశారని భాదితులు ఆవేదన వ్యక్తం చేశారు. మొదటీ విడతగా 140 మంది కస్టమర్ల నుండి 38 లక్షల చొప్పున 54 కోట్లు తీసుకొని ఒక్కరికీ 40 గజాలు రిజిస్ట్రేషన్ చేశారు.కానీ మళ్ళీ అదే స్థలాన్ని మిగతా 40 మందికి చేస్తానని కృతిక ఇన్ఫ్రా డెవలపర్స్ సీఈఓ శ్రీకాంత్ ఉప్పల్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు రావడంతో విషయం తెలుసుకొని మొత్తం భాదితులు ఉప్పల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ వద్దకు వచ్చి ప్లకార్డ్స్‌తో నిరసన తెలిపారు. దీంతో సీఈఓ శ్రీకాంత్ అక్కడినుండి వెళ్ళిపోయాడు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని హేమానగర్ లో రెండున్నర ఎకరాల స్థలాన్ని 2020లో కొనుగోలు చేస్తున్నానని చెప్పి క్రితిక ఇన్ఫ్రా డెవలపర్స్ సీఈఓ శ్రీకాంత్ 54 కోట్ల వరకు డబ్బులు వసూలు చేశాడు.కానీ శ్రీకాంత్ రెండు ఎకరాల స్థలం మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకొని ఆ స్థలాన్ని 140 మందికి రిజిస్ట్రేషన్ చేయించాడు.కానీ ఇంకా 40 మందికి ఎలాంటి రిజిస్ట్రేషన్ చేయలేదు. ప్రతీ సంవత్సరం ఒక్కో కస్టమర్ ను నమ్మ బలికించి డబ్బులు వసూలు చేశాడు. నేటికీ ఐదు సంవత్సరాలు కావస్తున్న మాకు ఎలాంటి పొజిషన్ ఇవ్వడం లేదు, అపార్ట్మెంట్ కట్టి ఇవ్వడం లేదు.మాకు చేసిన స్థలాన్ని మళ్ళీ మిగతా 40 మందికి చేస్తారేమో మల్లో మాకు గొడవ పెడుతూ శ్రీకాంత్ కాల యాపన చేస్తున్నాడు.దీనిపై పోలీసులను ఆశ్రయిస్తే సివిల్ మ్యాటర్ అంటూ దాటవేస్తున్నారు.కాబట్టి ప్రభుత్వం చొరవ చూపి మా డబ్బులు మాకు, లేదా మా అపార్ట్మెంట్‌ను ఇప్పించగలరని బాధితులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# నేషనల్ లెవల్ సైక్లింగ్ అండర్ 14కు చరితారెడ్డి ఎంపిక

**రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన బాలిక**




**బాలాపూర్, జనవరి 7 (నిఘా న్యూస్):** నేషనల్ లెవల్ అండర్ 14కు నిరుపేద కుటుంబానికి చెందిన పైళ్ల చరితారెడ్డి ఎంపికయ్యింది. రాష్ట్ర స్థాయి లెవల్ లో గోల్డ్ మెడల్ సాధించింది. రాష్ట్ర స్థాయి ఎస్ జీఎఫ్ సైక్లింగ్ కీసరలో నిర్వహించారు. అండర్ 14ఇయర్స్‌లో మొదటి స్థానంలో గెలిపొంది గోల్డ్ మోడల్ సాధించింది. ఈ నెల 17న జార్ఖండ్‌లో జరిగే నేషనల్ అండర్14కు ఎంపిక అయ్యినందుకు చాలా సంతోషంగా ఉందని చరితారెడ్డి ఆనందం వ్యక్తం చేసింది.

# కబ్జా చేసిన మూడు ఎకరాల భూమి కలెక్టర్‌కు అప్పగింత



**వేములవాడ, జనవరి 7 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలో అసైన్డ్ భూమి సారంపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 464లో 3 ఎకరాల అసైండ్ భూమి కబ్జా చేసిన భూమిని జిల్లా కలెక్టర్‌కు తిరిగి అప్పగొంచిన సున్నుల కుమార స్వామి కబ్జాకు గురైన భూమి అప్పగించిన కుమారస్వామిని జిల్లా కలెక్టర్, ఎస్పీ అభినందించారు. ఎవరైనా ప్రభుత్వానికి సంబంధించిన భూమిని కబ్జాదారులు తిరిగి ప్రభుత్వానికి ఇవ్వాలని అసైన్డ్ భూములను ప్రజా ప్రయోజనాల కు ఉపయోగిస్తామని అన్నారు.

# తప్పుడు పత్రాలతో ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు

- ఎమ్మార్వో తీరుపై అనుమానాలు
- ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ వినతి పత్రం
- కాంగ్రెస్ నాయకులు మణిరాం నాయక్ ఫిర్యాదు




**మేడిపల్లి, జనవరి 7 (నిఘా న్యూస్):** మేడిపల్లి మండలంలోని మేడిపల్లిలో ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 103లో అక్రమంగా చేస్తున్న నిర్మాణాన్ని కూల్చివేయాలంటూ కాంగ్రెస్ నాయకులు మణిరాం నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం మేడిపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలపై తహసీల్దార్ హసీనాకు లిఖిత పూర్వకంగా ఫీర్యాదు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ సర్వేనెంబర్ 103 ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ప్రక్కనే ఉన్న సర్వే నెంబర్116వేసి తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమ నిర్మాణం చేస్తున్నారన్నారు. దీనిపై ఎమ్మార్వో వెంటనే స్పందించి కట్టడాన్ని అడ్డుకోవాలని కోరారు. ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నటువంటి అక్రమ నిర్మాణదారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజా ప్రయోజనాల నిమిత్తమై ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరారు.

# చత్తీస్గఢ్ జర్నలిస్ట్ హత్య పిరికి పందల చర్య

- వాస్తవాలను వెలికి తీయడమే నేరమైంది
- కాంట్రాక్టర్ వ్యవస్థల గుండెల్లో గుణపమైన "కలం"
- దోషులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ డిజేయు డిమాండ్

**ఎల్బీనగర్, జనవరి 7 (నిఘా న్యూస్):** చత్తీస్గఢ్ జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ హత్య పిరికి పందల చర్య అని దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసిన డిజేయు జాతీయ తెలంగాణ కమిటీ డిమాండ్ చేసింది. వాస్తవాలను వెలికి తీసే జర్నలిస్టులను హత్యాలతో భౌతిక దాడులతో భయభ్రాంతులకు గురి చేయాలను కోవడం అవినీతిపరుల అవివేకమే అవుతుంది తప్ప హత్యలు భౌతిక దాడులకు జర్నలిస్టులు భయపడరనే విషయాన్ని ప్రభుత్వాలు గుర్తెరగాలని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగంలో భాగమైన అవినీతి కాంట్రాక్టర్ల తీరును వారికి కాపలా కాస్తున్న ప్రభుత్వ యంత్రాంగం తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తూ దోషులకు కఠినంగా శిక్షించాల్సిందిగా జాతీయ కమిటీ తరఫున డిమాండ్ చేసిన డీజేయు రాష్ట్ర కమిటీ నాయకులు. ఈ దారుణ హత్యపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ జర్నలిస్టు చంద్రకర్ అమానవీయ హత్యను డెమోక్రటిక్ జర్నలిస్ట్స్ యూనియన్ (డీజేయు) తీవ్రంగా ఖండించింది. ప్రశ్నించే గొంతుల్ని నిజాయితీగా వార్తలు రాసే యువ విలేఖరి ముఖేష్ చంద్రకర్ గుండెను నాలుగు ముక్కలుగా చీల్చిన అతి పాశవికమైన హత్య వ్యవహారంలో విచారణను వేగవంతం చేసేందుకు కాలపరిమితి విధించాలని హంతకులను చట్ట ప్రకారం శిక్షించాలని డిజేయు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సోమవారం డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై పెరుగుతున్న దాడుల మీద తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న జరల్నిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకొచ్చే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తామన్నారు. ముకేశ్ చంద్రకర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించిన తెలంగాణ డిజేయు నాయకులు. ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ జర్నలిస్టుగా కొనసాగుతున్న చంద్రకర్(31) చత్తీస్గఢ్ రాష్ట్రంలో ప్రభుత్వాల అవినీతి చర్యలు ఆదివాసి గిరిజన సమస్యలపై వార్తలు రాయడం కంటగింపుగా మారింది. నిరంతరాయంగా ప్రజలపై ప్రభుత్వాల హింసా కథనాలకు భయపడి ఈ యువ జర్నలిస్టును హింసించి చంపడమే కాకుండా ముఖేష్ చంద్రకర్ గుండెను నాలుగు ముక్కలు చేసి పాశవికానందాన్ని అనుభవించిన నరహంతక కాంట్రాక్టర్ ముఠా. బస్తర్ జంక్షన్ అనే స్వతంత్ర యూట్యూబ్ ఛానల్ నడుపుతూ స్థానిక ప్రజల్లో బహుళ ప్రాచుర్యం పొందిన యుక్త వయసు జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్. ఈనెల ఒకటో తేదీ నుంచి ఆచూకీ లేని చంద్రకర్ మృతదేహం శుక్రవారం లభ్యమైంది. ముకేశ్ చంద్రకర్ హత్యను డి జే యు తీవ్రంగా ఖండిస్తూ అవినీతిని నేరమయ హీన చరితుల చరిత్రని వెలికి తీసే జర్నలిస్టులను చంపడం పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఇలాంటి చర్యలకు నిజాయితీ గల జర్నలిస్టులు ఎవరు భయపడరని ఈ హత్యను తీవ్రంగా ఖండిస్తూ దోషులకు కఠినంగా శిక్ష పడేలా చూడాలని ఇలాంటి దుర్ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా జర్నలిస్టు సంఘాలన్నీ ఏకమై ఈ హేయమైన చర్యల్ని ఖండించాలని పిలుపునిచ్చారు.



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com